**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

బదర్ తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 20

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**16 మే 2019, 10 రమజాన్ 1440, హి.ఖ, 16 హిజ్రత్ 1398, హి.శ.**


**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

قُلۡ اِنَّ الۡفَضۡلَ بِیَدِ اللّٰہِ ۚ
یُؤۡتِیۡہِ مَنۡ یَّشَآءُ ؕ
وَاللّٰہُ وَاسِعٌ عَلِیۡمٌ ۚ
یَّخۡتَصُّ بِرَحۡمَتِہٖ مَنۡ یَّشَآءُ ؕ
وَاللّٰہُ ذُو الۡفَضۡلِ الۡعَظِیۡمِ

నీవు ఇట్లనుము " నిశ్చయముగా అనుగ్రహ మంతయు అల్లాహ్ చేతిలో యున్నది. ఎవడిని అతడు ప్రేమించునో అతనికి ఇచ్చును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు. " తన అనుగ్రహము కొరకు కోరిన వానిని అతడు ఎన్నుకొనును. అల్లాహ్ సకల ఔదార్యములకు సేవధి.

(ఆలే ఇమ్రాన్: 74-75)

రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాజంను అనగా అనుచరుల సమాజంను పరిశుద్ధులుగా తీర్చిదిద్దిరి. మరొకటి రాబోవు సమాజంను పరిశుద్ధులుగా తీర్చిదిద్దురు. దాని వైభమును గూర్చి لَمَّا یَلۡحَقُوۡا بِہِمۡ అని పేర్కొనడం జరిగింది. అవతరించబోవు మసీహ్ విశిష్టలలో ఒక విశిష్టతను గూర్చి "వారు ఖుర్ఆన్ జ్ఞానంను, వాస్తవికతను కల్గియుందురు, ఖుర్ఆన్ బోధనల వాస్తవికత తెలియనందున ప్రజలలో ఇమిడిపోయిన పొరపాట్లను వారు ఖుర్ఆన్ ఆధారంగా చర్చిస్తూ ప్రజలలో ఉన్నటువంటి పొరపాట్లను గూర్చి వారిని హెచ్చరించును అని ఆసార్ అను గ్రంథములో గలదు. **ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

**మసీహ్ మరియు మహ్దీ:-**

హుజూర్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పినారు: (హదీస్‌లో రసూలే అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి) నా కాలం చాలా శుభకరమైనది మరియు అవతరించునట్టి మసీహ్, మహ్దీ కాలం కూడ శుభప్రదమై యుండును. మసీహ్ మరియు మహ్దీ అనే వారు వేరు వేరు వ్యక్తులు కారు. వారు ఒక్కరే అని అర్థం. మార్గదర్శనం చేయువారిని మహ్దీ అందురు. మసీహ్ మహ్దీ కాజాలడు అని ఎవరు తీర్మాణించలేరు. మహ్దీ మసీహ్ అయినను, కాకపోయినను మసీహ్ మాత్రం మహ్దీ కాలేడని నిరాకరించడం ఏ ముస్లింకు తగదు. వాస్తవానికి అల్లాహ్ తాలా ఈ రెండు పదాలను బాధలకు, ఇబ్బందులకు ప్రతిరూపంగా నిర్ణయించెను. అతడు అవిశ్వాసుడు, మార్గభ్రష్టుడు, ఇతరులను మార్గ భ్రష్టులను చేయువాడు కాదు. అతడు మహ్దీ మాత్రమే. అవతరించునట్టి మసీహ్ మరియు మహ్దీని మోసగాడు, మార్గ భ్రష్టుడని పిలుస్తారని అల్లాహ్‌కు తెలిసినందున వారికి మసీహ్ మరియు మహ్దీ అని నామకరణం చేయడం జరిగింది. దజ్జాల్ (మోసగాడు) اَخۡلَدَ اِلَی الۡاَرۡضِ (ఆరాఫ్: 177)కి అనుగుణముగా ఉండును. కాని మసీహ్ మాత్రం ఆకాశం వైపు ప్రయాణించవలసి ఉండును. కావున అల్లాహ్ అభిష్టం కేవలం రెండు కాలలోనే పరిపూర్ణముగా జరగవలసి యుండెను. ఒకటి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలం కాగా మరొకటి మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో. అనగా ఒక కాలంలో పవిత్ర ఖుర్ఆన్ మరియు స్వచ్ఛమైన బోధనలు అవతరించగా తరువాత కాలంలో ఆ బోధనలు కనుమరుగు కావడం జరిగింది. అట్టి కనుమరుగు అయినట్టి బోధనలను మరల ప్రపంచము ముందు ప్రవేశపెట్టబడడం మసీహ్ కాలంలో జరుగవలసి యుండెను. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి సమాజంను అనగా అనుచరుల సమాజంను పరిశుద్ధులుగా తీర్చిదిద్దిరి. మరొకటి రాబోవు సమాజంను పరిశుద్ధులుగా తీర్చిదిద్దురు. దాని వైభమును గూర్చి لَمَّا یَلۡحَقُوۡا بِہِمۡ (జుమఅ:4) అని పేర్కొనడం జరిగింది. కావున అంధాకారంలో ఈ ధర్మమును నాశనం కానివ్వడని అల్లాహ్ తాలా ముందుగానే శుభవార్తను అందించెను. పైగా రాబోవు కాలంలో అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ బోధనల వాస్తవికతను కూడ బహిర్గతం చేయును. అవతరించబోవు మసీహ్ విశిష్టలలో ఒక విశిష్టతను గూర్చి "వారు ఖుర్ఆన్ జ్ఞానంను, వాస్తవికతను కల్గియుందురు, ఖుర్ఆన్ బోధనల వాస్తవికత తెలియనందున ప్రజలలో ఇమిడిపోయిన పొరపాట్లను వారు ఖుర్ఆన్ ఆధారంగా చర్చిస్తూ ప్రజలలో ఉన్నటువంటి పొరపాట్లను గూర్చి వారిని హెచ్చరించును అని ఆసార్ అను గ్రంథములో గలదు.

**మూసా మరియు ముహమ్మద్ పరంపరలలో పోలికలు:-**

పవిత్ర ఖుర్ఆన్‌లో రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంను మూసాను పోలిన వారు అని పేర్కొనడం జరిగింది. ఆ సూక్తి ఇలా గలదు.

اِنَّاۤ اَرۡسَلۡنَاۤ اِلَیۡکُمۡ رَسُوۡلًا ۬ۙ شَاہِدًا عَلَیۡکُمۡ کَمَاۤ اَرۡسَلۡنَاۤ اِلٰی فِرۡعَوۡنَ رَسُوۡلًا

(ముజ్జమ్మిల్: 16) అనగా ఫిర్జౌన్ వద్దకు మేము ఒక ప్రవక్తను పంపినట్లు, నిశ్చయముగా మీ వద్దకు కూడ ఒక ప్రవక్తను పంపినాము. అతడు మిమ్ములను కనిపెట్టుచుండును. ఈ విధముగా మన ప్రవక్త మూసాను పోలిన వారు. మరొక చోట ఈ విధముగా గలదు. وَعَدَ اللّٰہُ الَّذِیۡنَ اٰمَنُوۡا مِنۡکُمۡ وَ عَمِلُوا الصّٰلِحٰتِ لَیَسۡتَخۡلِفَنَّہُمۡ فِی الۡاَرۡضِ کَمَا اسۡتَخۡلَفَ الَّذِیۡنَ مِنۡ قَبۡلِہِمۡ (అన్నూర్ : 56) అనగా ఏ విధముగానైతే మూసా ఖలీఫాలు పరంపరముగా వచ్చారో అదే విధముగా మూసాను పోలిన వారి ఖలీఫాలు కూడ వారి సమాజంలో నుండే పరంపరగా వచ్చుదురు. మూసా పరంపర కాలం పూర్తిగా 1400ల సంవత్సరాలు. క్రమం తప్పకుండా ఖలీఫాలు వచ్చారు. ఈ భవిశ్యవాణిలో ఏ విధముగానైతే గతంలో పరంపర కొనసాగినట్లుగానే నేడు కూడ ఈ పరంపర కొనసాగునని ఒక విధముగా అల్లాహ్ తాలా నుండి ఇదొక భవిశ్యవాణి అని చెప్పుకోవచ్చును. అనగా మూసా (అ) తమ శక్తి సామర్థములను ప్రదర్శించి ఫిర్ఆన్ నుండి ప్రజలకు మోక్షమును కల్పించినట్లుగా రాబోవు ప్రవక్త కూడ మూసా (అ) వలే మోక్షమును కల్పించును. فَکَیۡفَ تَتَّقُوۡنَ اِنۡ کَفَرۡتُمۡ یَوۡمًا یَّجۡعَلُ الۡوِلۡدَانَ شِیۡبَۨا ۔ السَّمَآءُ مُنۡفَطِرٌۢ بِہٖ ؕ کَانَ وَعۡدُہٗ مَفۡعُوۡلًا (అల్ ముజ్జమ్మిల్ : 18-19) అనగా మేము మూసాను పంపిన సమయం వలే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ సమయంలో అరబ్‌లో గల అవిశ్వాసులలో ఫిర్అన్ తత్వం నిండియుండెను. ఆవేశాగ్రహములను చూడనంతవరకు వారు కూడ ఫిర్ఆన్ వలే మొండివైఖరిని వీడకుండిరి. కావున ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కర్తవ్యము ఒక విధముగా మూసా (అ) కర్తవ్యమును పోలి యుండెను. ఆ మూసా (అ) కార్యదీక్షత పూర్తిగాకుండానే మిగిలి పోయెను. కాని ఖుర్ఆన్ అందరిని ఆమోదింప జేసింది. మూసా అలైహిస్సలాం కాలంలో ఒక విధముగా ఫిర్ఆన్ నుండి బనీ ఇస్రాయిల్ వారికి మోక్షము లభించినను, పాపముల నుండి పూర్తిగా మోక్షమును పొందలేకుండిరి. వారు పోరాడిరి. వారి హృదయాలు కలుషితమయ్యెను. చివరికి వారు మూసా (అ)పై దాడి చేసినారు. కాని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పూర్తి మోక్షమును కల్పించెను. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాంనకు శక్తిని, గౌరవమును, అధికారమును చేకూర్చి పెట్టకున్నచో ముసల్మానులు పీడితులుగానే ఉండేవారు, వారికి మక్కాకు చెందిన అవిశ్వాసుల నుండి పూర్తి మోక్షం లభించేది కాదు. అరబ్ స్థితి గతులు గతంలో, ఆ తరువాత కాలంలో ఎలా ఉన్నవి అని కూడ అల్లాహ్ రెండింటి చిత్రాలను వర్ణించెను. ఒకవేళ రెండింటిని ఏకం చేసి పరిశీలించినచో గత స్థితిగతులు అర్థమవును. ఈ విధముగా అల్లాహ్ తాలా రెండు మోక్షములను ప్రసాదించెను. ఒకటి షైతాన్ నుండి, మరొకటి దుష్టశక్తి నుండి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 34-35)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపావాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానియాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్ధనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. పగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్ధ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్దతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్‌ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్‌కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమణించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్‌కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొచ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఘదన్ లిల్లాహి తఅలా మిన్ సౌమి రమజాన్."** లేదా " **నవఅయితు బి సౌమిన్ ఘదన్** " అని కూడ ఉచ్చరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జామున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్‌ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్‌ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్దతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్దతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన అహారం.

ఇఫార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం ఆని లేదా ముజాహిద్‌కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్‌కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి.

**" అల్లాహుమ్మ లకసుమ్తు వ అలా రిజ్ఖిక్ అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోసమే ఉపవాసమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవాసం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెండం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్ఖలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనే రాసుకోవడం, సుగంద పరమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడి సిగరేట్‌పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్య ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్చవ్యాది గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానియాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణమే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

# జుమా ప్రసంగము

ఈ రోజు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరులలో మొదటి అనుచరుని పేరు హజ్రత్ హుసేన్ బిన్ హారిస్ (రజి). హజ్రత్ హుసేన్ గారి తల్లి పేరు సుఖైలా బిన్త్ ఖువాయి. వీరు బనీ ముత్తలిబ్ బిన్ ఆబ్దె మున్నాఫ్ తెగకు చెందినవారు. వీరు తమ ఇద్దరు సోదరులు హజ్రత్ తుఫైల్, హజ్రత్ ఉబైదహ్‌తో కలిసి మదీనా వైపు ప్రస్థానము చేసిరి. వీరి ఇరువురితో పాటు హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాస (రజి) మరియు హజ్రత్ అబ్బాద్ బిన్ ముత్తలిబ్ (రజి) కూడ ప్రస్థానంలో పాల్గొనిరి. మదీనాలో వీరు (రజి) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా అజ్‌లాని(రజి) గృహములో బస చేసిరి.

రెండవ అనుచరుని పేరు హజ్రత్ సఫ్వాన్ రజియల్లాహు తఆలా అన్‌హు. వీరి తండ్రి పేరు వహబ్ బిన్ రబీఅ. వీరి ఉర్ఫ్ అబూ అమ్రూ, వీరు బనూ హారిస్ బిన్ ఫిహ్‌ర్ తెగకు చెందినవారు. మరొక కథనములో వారి సఫ్వాన్ (రజి) తండ్రిగారి పేరు హైబి అని, తల్లిగారి పేరు దహద బిన్తే జహదం అని కాని వీరు బైజఅ పేరుతో పిలువబడే వారని పేర్కొనడం జరిగింది. వీరు హజ్రత్ సహల్ (రజి) మరియు హజ్రత్ సొహైల్ (రజి) లకు సోదరుడు.

హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్(రజి) తమ ఇద్దరు సోదరులు హజ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్(రజి), హజ్రత్ రఫాఅ బిన్ అబ్దుల్ మున్జిర్(రజి)తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ రఫాఅ(రజి) 70మంది అన్సార్‌లతో కలసి బైఅతే అక్బా సానియాలో కూడ పాల్గొన్నారు. అదే విధముగా వీరు బదర్ మరియు ఉహద్ యుద్దాలలో కూడ పాల్గొన్నారు.

ఈ సంక్షిప్త ఉపోద్ఘాతం తరువాత నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ దైవవాణి وسع مکانک ని గూర్చి ప్రస్తావించెదను. ఖిలాఫత్ యు,కేకు ప్రస్థానం చేసిన తరువాత బ్రిటన్‌లోగాని, యూరప్‌లో గాని, అమెరికాలో గాని, ఆఫ్రికాలో గాని, ప్రపంచములోని ఇతర దేశాలలో జమాఅత్ వ్యాపించడంతో పాటు నిర్మాణాలు కూడ చేపట్టారు. అల్లాహ్ తాలా మనకు ప్రాంతాలను కూడ ఏర్పాటు చేశాడు.

కావున అల్లాహ్ తఆలా ఈ ప్రాంతమును అన్ని విధాలా శుభదాయకము చేయుటకు దుఆ చేయగలరు.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 12 ఏప్రిల్ 2019 ( 12 షహాదత్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ రోజు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరులలో మొదటి అనుచరుని పేరు హజ్రత్ హుసేన్ బిన్ హారిస్ (రజి). హజ్రత్ హుసేన్ గారి తల్లి పేరు సుఖైలా బిన్త్ ఖువాయి. వీరు బనీ ముత్తలిబ్ బిన్ ఆబ్దె మున్నాఫ్ తెగకు చెందినవారు. వీరు తమ ఇద్దరు సోదరులు హజ్రత్ తుఫైల్, హజ్రత్ ఉబైదహ్‌తో కలిసి మదీనా వైపు ప్రస్థానము చేసిరి. వీరి ఇరువురితో పాటు హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాస (రజి) మరియు హజ్రత్ అబ్బాద్ బిన్ ముత్తలిబ్ (రజి) కూడ ప్రస్థానంలో పాల్గొనిరి. మదీనాలో వీరు (రజి) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా అజ్‌లాని(రజి) గృహములో బస చేసిరి. హజ్రత్ ముహమ్మద్ బిన్ ఇస్‌హాఖ్ కథనం ప్రకారం ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హుసేన్‌ను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌నకు సోదరులుగా చేసిరి. హజ్రత్ హుసేన్ బదర్, ఉహద్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ హుసేన్ ఇరువురు సోదరులు హజ్రత్ తుఫైల్(రజి), హజ్రత్ ఉబైదహ్(రజి) కూడ బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. హజ్రత్ హుసేన్ బిన్ హారిస్ (రజి) హిజ్రి 32వ సం॥లో మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 30, హుసేన్ బిన్ హారిస్ (రజి), దారుల్ అహయఅ అత్తరాసుల్ అరబి, బెహ్‌రూత్ లబ్నాన్ 1996)(అల్ ఇస్తియాబ్ సంపుటి 3, పుట 141, ఉబైదహ్ బిన్ హారిస్(రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)(అల్ ఉసదుల్ ఘాబ సంపుటి1, పుట 573, హుసేన్ బిన్ హారిస్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

హజ్రత్ హుసేన్(రజి) కుమారుని పేరు అబ్దుల్లాహ్, వీరికి ఖదీజా మరియు హింద అను ఇద్దరు కుమార్తెలు గలరు. వారందరు కూడ ఇస్లాంను స్వీకరించిరి. ఖైబర్ యుద్ధ సమయంలో రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇరువురికి 100 విస్‌కుల ధాన్యంను అనుగ్రహించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 30, “ జికరుల్ హుసేన్ బిన్ హారిస్ సంపుటి 8, పుట 364, తస్మియతున్నిసా అల్ మబాయిఆతు మిన్ ఖురైష్, ప్రచురణ దారుల్ అహయత్తురాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)

ఒక విస్‌కు 60 సాఅలు, ఒక్క సాఅకు రెండున్నర కిలోలు. ఈ విధముగా వారికి మొత్తం 150 క్వింటాల ధాన్యమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హుసేన్ (రజి) కారణంగా వారి కుమార్తేలకు అనుగ్రహించిరి. (లుఘతుల్ హదీస్ సంపుటి 4, పుట 487, విస్‌కు సంపుటి 2, పుట 648, సాఅ నా షరహ్ నుహ్‌మాని కుతుబ్‌ఖాన లాహొర్ 2005)

రెండవ అనుచరుని పేరు హజ్రత్ సఫ్వాన్ రజియల్లాహు తఆలా అన్‌హు. వీరి తండ్రి పేరు వహబ్ బిన్ రబీఅ. వీరి ఉర్ఫ్ అబూ అమ్రూ, వీరు బనూ హారిస్ బిన్ ఫిహ్‌ర్ తెగకు చెందినవారు. మరొక కథనములో వారి సఫ్వాన్ (రజి) తండ్రిగారి పేరు హైబి అని, తల్లిగారి పేరు దహద బిన్తే జహదం అని కాని వీరు బైజఅ పేరుతో పిలువబడే వారని పేర్కొనడం జరిగింది. వీరు హజ్రత్ సహల్ (రజి) మరియు హజ్రత్ సొహైల్ (రజి) లకు సోదరుడు. ఈ ఇరువురు సోదరులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌యే నబ్వీ కొరకు భూమిని కొనుగోలు చేసిన వారు కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫ్వాన్‌ను హజ్రత్ రాఫి బిన్ ముఅల్లాకు సోదరులుగా చేసిరి. మరొక కథనంలో హజ్రత్ రాఫిఅ బిన్ అజ్‌లాన్(రజి)ను సోదరులుగా చేసినట్లు గలదు. వీరి మరణంను గూర్చి కూడ భిన్నాభిప్రాయములు గలవు. కొన్ని కథనాలలో హజ్రత్ సఫ్వాన్(రజి)ను బదర్ యుద్దంలో తుఅయిమా బన్ అద్ది హతమార్చినట్లు గలదు, మరి కొన్ని కథనాలలో వీరు (రజి) బదర్ యుద్దంలో అమరులు కాలేదు, పైగా వీరు బదర్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి అని గలదు. హజ్రత్ సఫ్వాన్ (రజి)ను గూర్చి మరొక కథనము ఈ విధముగా గలదు.

హజ్రత్ సఫ్వాన్ (రజి) బదర్ యుద్ధం తరువాత మక్కాకు తిరిగి వెళ్ళిపోయారు, కొంత కాలం తరువాత మరల ప్రస్థానం చేసి మదీనాకు చేరుకొనిరి. మరి కొన్ని కథనాలలో వీరు (రజి) మక్కా విజయం వరకు మక్కాలోనే ఉన్నారని గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఈ విధముగా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని అబ్దుల్లాహ్ బిన్ జహష్ యుద్ధంలో అబ్వా వైపు నుండి పాల్గొనుటకు పంపినారు. వీరి మరణం కొన్ని కథనాల ప్రకారం హిజ్రి18వ సం॥లో సంభవించినట్లు పేర్కొనగా మరికొన్ని కథనాలలో హిజ్రి 30వ సం॥, హిజ్రి 38వ సం॥అని పేర్కొనడం జరిగింది. (ఉసదుల్ ఘాబా సంపుటి3, పుట 33, సఫ్వాన్ బిన్ వహబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్) (అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ సంపుటి 3, పుట 358-359, సఫ్వాన్ బిన్ వహబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1995), (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 318, సఫ్వాన్ బిన్ బైజా ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1990) మొత్తానికి వీరు బద్రి అనుచరులేనని అన్ని కథనాల ద్వారా నిరూపితమైనది.

మరో అనుచరుని పేరు హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్. హజ్రత్ ముబష్షిర్ (రజి) తండ్రి పేరు అబ్దుల్ మున్జిర్ కాగా, తల్లి పేరు నసీబ బిన్త్ జైద్. వీరు ఔస్ తెగలోని బనూ అమ్ర్ బిన్ ఔఫ్ వర్గమునకు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్‌ను హజ్రత్ ఆఖిల్ బిన్ అబూ బుఖైర్‌నకు సోదరులుగా చేసిరి. మరి కొన్ని కథనాల ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అఖిల్ బిన్ బుఖైర్ (రజి) మరియు హజ్రత్ ముజజ్జర్ బిన్ జియాద్ (రజి)ల మధ్య సోదరభావంను కుదుర్చినారు. మొత్తానిరి వీరు బదర్ యుద్ధములో పాల్గొ, ఆ యుద్ధములో వీర మరణం పొందిరి. హజ్రత్ సాయిబ్ బిన్ అబూ లుబాబ(రజి) హజ్రత్ ముబష్షిర్ (రజి) సోదరుడైన హజ్రత్ అబూ లుబాబ(రజి) కుమారులు. కావున హజ్రత్ సాయిబ్ బిన్ అబూ లుబాబ(రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపదలో హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్ (రజి) ఒక భాగంను నిర్ణయించిరి. ఆ భాగమును హజ్రత్ మఅన్ బిన్ అద్ది (రజి) మా వద్దకు తీసుకవచ్చినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 347-348, ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్, దారుల్ అహయ ఉత్తరాసుల్ అరబి బెహరూత్ లిబ్నాన్ 1990)

మక్కా ముసల్మానులు మదీనాకు ప్రస్థానం చేసిన సమయంలో హజ్రత్ అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్ (రజి), హజ్రత్ ఆమిర్ బిన్ రబీఅ (రజి)మరియు అబ్దుల్లాహ్ బిన్ జహష్(రజి), వీరి సోదరులు హజ్రత్ అబూ అహ్మద్ బిన్ జహష్(రజి) ఖుబాలో ఉన్నటువంటి హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్ (రజి) గృహములో బస చేసిరి. ఆ తరువాత మక్కా ముసల్మానులు క్రమ క్రమముగా అక్కడికి చేరుకోసాగిరి.

(సీరతున్నబియా లి ఇబ్నే హష్షామ్ పుట 335, జికర్ ముఆజిరీన ఇలా మదీనత్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001)

హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్(రజి) తమ ఇద్దరు సోదరులు హజ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్(రజి), హజ్రత్ రఫాఅ బిన్ అబ్దుల్ మున్జిర్(రజి)తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ రఫాఅ(రజి) 70మంది అన్సార్‌లతో కలసి బైఅతే అక్బా సానియాలో కూడ పాల్గొన్నారు. అదే విధముగా వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో కూడ పాల్గొన్నారు. బదర్ యుద్ధములో వీరు (రజి) అమరులైనారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం కొరకు బయలుదేరినప్పుడు రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ లుబాబ(రజి)ను మదీనాకు అమీరుగా నియమిస్తూ రౌహాఅ అను ప్రాంతము నుండి మదీనాకు తిరిగి పంపిరి. రౌహాఅ అనే ప్రాంతం మదీనా నుండి 40 మైళ్ళ దూరంలో ఉంటుంది. అయినా కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపదలో మరియు పుణ్యఫలములో హజ్రత్ లుబాబ(రజి)ను భాగస్వామిని చేసిరి. అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్ (రజి) బనూ అమ్రూ బిన్ ఔఫ్ తెగకు చెందినవారు. వీరు అన్సార్ అనుచరులలో ఒకరు, బదర్ యుద్ధంలో వీరమరణం పొందిరి. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 5, పుట 53, ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2008)(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 241, ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్, దారుల్ అహయుత్తురాసుల్ అరబి, బెహరూత్ లిబ్నాన్1996)(లుఘతుల్ హదీస్ సంపుటి 2, పుట 149)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హర్రామ్ ఇట్లు ఉల్లేఖించిరి. నేను ఉహద్ యుద్ధము కంటే ముందు స్వప్నములో ఇట్లు చూచితిని. హజ్రత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మున్జిర్ నాతో ఇట్లనుచుండిరి. మీరు కొన్ని రోజులలో మావద్దకు వచ్చెదరు. అందుకు మీరెక్కడున్నారని నేను అడుగగా, నేను స్వర్గములో వున్నానని సమాధానమిచ్చిరి. మేము స్వర్గములో ఇష్టమున్న చోట తింటాము, త్రాగుతాము. అందుకు నేను వారితో మీరు బదర్‌లో అమరులు కాలేదా? అని ప్రశ్నించగా, అందుకు వారు అవునని, కాని నేను మరల బ్రతికించబడితినని సమధానమిచ్చిరి. ఈ స్వప్నమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు హజ్రత్ అబ్దుల్లాహ్ వినిపించెను. బదులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూజాబిర్ దీనినే షహాదత్ (అమరత్వం) అందురు. (అల్ ముస్తద్రిక్ అలా సహిఅయిన్, సంపుటి 5, పుట 1840-1841, కితాబ్ మఅరుఫతుస్సహాబ జికర్ మనాకిబ్ అబ్దుల్లాహ్ బిన్ అమ్రూ, మక్తబ నజారే ముస్తఫా అల్ బాజ్ ప్రచురణ 2000)

అమరుడు అల్లాహ్ తఆలా వద్దకు చేరుకొని అక్కడ స్వతంత్రంగా విహరిస్తాడు.

అల్లామా జర్ఖాని బదర్ యుద్ధంలో వీరమరణం పొందిన వారిని గూర్చి వివరిస్తూ ఇలా వ్రాసిరి: ఔస్ తెగకు చెందిన ఇద్దరు అనుచరులు కూడ బదర్ యుద్ధంలో వీరమరణం పొందినారు. వారిలో ఒకరు హజ్రత్ సఅద్ బిన్ ఖైసమ(రజి). కొందరి అభిప్రాయం మేరకు తుఅయిమా బిన్ అద్ది (రజి) హజ్రత్ సఅద్ బిన్ ఖైసమను హతమార్చినారని పేర్కొనగా, మరి కొందరు అమ్‌రివు బిన్ అబ్దివుద్ది హతమార్చినట్లు పేర్కొన్నారు. సంహూది తన రచన అయినటువంటి వఫాలో ఈ విధముగా పేర్కొనెను. సియర్ ప్రజల పద్యాల ద్వారా అనగా చరిత్రకారుల ద్వారా తెలియునదేమనగా, బదర్ యుద్ధంలో వీరమరణం పొందిన అనుచరులలో ఒక్క హజ్రత్ ఉబైదహ్(రజి) కాకుండ మిగిలిన వారందరు బదర్ ప్రాంతంలోనే సమాధి చేయబడ్డారు. హజ్రత్ ఉబైదహ్ (రజి) కొంత సమయం తరువాత సఫ్రా లేదా రౌహాఅ ప్రాంతంనకు చేరుకున్న తరువాత మృతి చెందిరి. కావున ఆయా ప్రాంతంలోనే వారిని సమాధి చేసిరి.

థిబ్రాని సిఖ్కా కథకులను ఆధారం చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించిరి. హజ్రత్ ఇబ్నే మసూద్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో బదర్ యుద్ధంలో వీరమరణం పొందనవారందరి ఆత్మలను అల్లాహ్ తాలా స్వర్గములో పచ్చని వస్త్రములతో కప్పి ఉంచును. వారు స్వర్గంలో తమకు ఇష్టము వచ్చినచోట భుజించుదురు, సేవించెదరు. వారు ఆస్థితిలో ఉండగా అకస్మాత్తుగా వారి అల్లాహ్ వారి ముందు ప్రత్యక్షమగును. వారితో ఇట్లనును. ఓ నా దాసులారా! మీరు నా నుండి ఏమి ఆశించుచున్నారు?. అందుకు సమాధానముగా వారు ఓ మా సంరక్షకుడా! మేము స్వర్గములోకి చేరుకున్నాము కదా! ఇంతకు మించి మరేదైన ఉత్తమమైనది గలదా? అని విన్నవించుకొందురు. మరల అల్లాహ్ తాలా మీరు నానుండి ఏమి ఆశించుచున్నారు? అని ప్రశ్నించును. ఇలా నాలుగు సార్లు అల్లాహ్ ప్రశ్నించగా, అప్పుడు అనుచరులు అల్లాహ్‌తో మీరు నా ఆత్మలను మా శరీరంలోకి పంపుము. మేము ఏ విధముగానైతే ముందుగా వీరమరణం పొంది ఇక్కడకు చేరుకున్నామో అదే విధముగా మరల వీరమరణం పొంది తిరిగి ఇక్కడికి చేరుకుంటాము అని ఆశించెదరు. (విశ్లేషణ అల్లామా

జర్ఖానిసంపుటి 2, పుట 327, బాబ్ ఘజ్వతు బదరుల్ కుబ్రా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్1996).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ వరఖ బిన్ ఇయాస్(రజి). హజ్రత్ వరఖ (రజి) పేరులో కూడ భిన్నాభిప్రాయములు గలవు. వీరు పేరు వరఖ గాకుండా వద్ఫా మరియు వద్ఖా అని కూడ పేర్కొనడం జరిగింది. హజ్రత్ వరఖ(రజి) గారి తండ్రి పేరు ఇయాస్ బిన్ అమ్రూ. వీరు అన్సార్ తెగ ఖజ్రజ్‌లోని బనూ లౌజాన్ బిన్ ఘనమ్ శాఖకు చెందిన వారు. అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్ కథనం ప్రకారం హజ్రత్ వరఖ(రజి)కు తన ఇద్దరు సోదరులు హజ్రత్ రబీఅ, హజ్రత్ అమ్‌ర్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము లభించెను. హజ్రత్ వరఖ(రజి) కేవలం బదర్ యుద్ధములోనే కాకుండా, ఉహద్ యుద్ధము, ఖందక్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు యమామ యద్ధములో వీర మరణం పొందిరి. యమామ యద్ధం హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్‌హు ఖిలాఫత్ హయాంలో హిజ్రి 11వ సంIIలో జరిగింది. (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నేహష్షామ్ పుట 469, అల్ అన్సార్ వ మిన్ ముహిమ్, మిన్ బని లౌజాన్ వ హలీఫాయిహిం. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001)(ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 412-413, వద్ఫతు బిన్ ఇయాస్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2008) (అల్ అసాబ ఫిత్తమీజ్, అస్సహాబ సంపుటి 6, పుట 471, వదఖతు బిన్ ఇయాస్ బిన్ అమ్‌రు అన్సారి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2005)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ ముహరిజ్ బిన్ నజ్‌లహ్(రజి). వీరి తండ్రి గారి పేరు నజ్‌లహ్ బిన్ అబ్దుల్లాహ్. మరి కొన్ని కథనాలలో వీరి తండ్రి గారి పేరు వహబ్ అని పేర్కొనడం జరిగింది. వీరి ఉర్ఫ్ అబూ నజ్‌లహ్. వీరు (రజి) ఎర్రగా, అందముగా ఉండేవారు. వీరికి ఫుహైరా అని బిరుధు కూడ గలదు. వీరు (రజి) అఖ్రమ్ అనే పేరుతో కూడ గుర్తించబడేవారు. వీరు బనూ అబ్దే శంష్‌కు మిత్రపక్షకులు. కాని బనూ అబ్దుల్ అష్‌అల్ తెగవారు వీరి తెగవారిని తమ మిత్రపక్షముగా ప్రకటించుకున్నారు. ముహరిజ్ లేదా అఖ్రమ్ అనే రేండు పేర్లు వీరికి గలవు. హజ్రత్ ముహరిజ్(రజి) మక్కాకు చెందిన బనూ ఘనమ్ బిన్ దు దాన్ తెగకు చెందినవారు. ఈ తెగకు చెందిన వారందరు ఇస్లాంను స్వీకరించారు. ఈ తెగకు చెందిన స్త్రీ, పురుషులకు కూడ మదీనాకు ప్రస్థానం చేయు భాగ్యము లభించినది. ఆ ప్రస్థానికులలో హజ్రత్ ముహరిజ్ బిన్ నజ్‌లహ్ (రజి) కూడ ఒకరు. వఖ్ది ఇట్లు తెలిపెను. నేను ఇబ్రాహీం బిన్ ఇస్మాయిల్ తెల్పుచుండగా ఇలా విన్నాను. యౌముస్సర్‌హ్ అనగా జిఖరద్ మరియు ఘాబా యుద్ధములు అని అర్థం. ఈ యుద్ధం హిజ్రి6వ సంIIలో జరిగింది. యౌముస్సర్‌హ్ రోజున కేవలం హజ్రత్ ముహరిజ్ బిన్ నజ్‌లహ్ (రజి) కాకుండా మరెవరు కూడ బనూ అబ్దుశంష్ తెగ నుండి యుద్ధంలో పాల్గొనలేదు. వీరు హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్లమ గారి జువల్లమ్ అనే పేరుగల గుర్రంపై స్వారి యుద్ధంలో పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముహరిజ్ మిన్ నజ్‌లహను హజ్రత్‌ఉమ్మారహ్ బిన్ హజమ్‌నకు సోదరులుగా చేసిరి. వాఖ్ది కథనము ప్రకారం వీరు బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములలో పాల్గొనిరి. స్వాలహ్ బిన్ కైసాన్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ముహరిజ్ బిన్ నజ్‌లహ(రజి) ఇలా తెల్పిరి. నేను ఒక స్వప్నంను చూశాను. నా కొరకు క్రింది ఆకాశం తెరువబడెను. నేను అందులోకి ప్రవేశించి, ప్రయాణిస్తూ అలా ఏడవ ఆకాశం వరకు చేరుకున్నాను. ఆ తరువాత సిద్రతుల్ ముంతహా వరకు చేరుకున్నాను. ఇది నీ స్థావరమని నాకు తెలుపబడెను. మరల హజ్రత్ ముహరిజ్ (రజి) ఇలా తెల్పిరి. నేను ఈ స్వప్నంను స్వప్న అర్థములు బాగుగా తెలిసినటు వంటి హజ్రత్ అబూబకర్ సిద్దిఖ్ రజియల్లాహు తఆలా అన్‌హుకు వినిపించగా , వారు(రజి) నాకు అమరులగు శుభవార్త ఇచ్చియుండిరి. తదుపరి రోజు వారు (రజి) వీరమరణం పొందిరి. వీరు (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్వర్యంలో యౌముస్సరహ్ రోజున ఘజ్వతుల్ ఘాబాలో పాల్గొనుటకు బయలుదేరినారు. ఈ యుద్ధమునే జి ఖరద్ అని కూడ పిలుచుకోవడం జరుగుతుంది. ఈ యుద్ధం హిజ్రి 6వ సంIIలో జరిగింది. అమ్‌రూ బిన్ జహషి(రజి) తన తండ్రితో ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ముహరిజ్ బిన్ నజ్‌లహ బదర్ యుద్ధంలో పాల్గొన్నప్పుడు వారి వయస్సు 31లేదా 32 సంవత్సరాలు గలవు. వారు వీరమరణం పొందినప్పుడు వారి వయస్సు సుమారుగా 37లేదా 38 వరకు ఉండును. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 52, ముహరిజ్ బిన్ నజ్‌లహ్(రజి) దారుల్ అహ్‌యా అత్తరాస్ బెహరూత్ 1996)(ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 68, ముహరిజ్ బిన్ నజ్‌లహ్(రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2008)

హజ్రత్ ముహరిజ్ అమరత్వ సంఘటన ఇట్లు ప్రస్తావించబడెను. జీ ఖర్ద్ యుద్ధము గురించి హజ్రత్ అయాస్ బిన్ సల్మా ఇట్లు ఉల్లేఖించిరి. నా తండ్రి నాతో ఇట్లు ప్రస్తావించెను. హుదైబియా శాంతి ఒప్పందము తర్వాత మేము మదీనాకు తిరిగి రావడానికి బయలు దేరితిమి. అప్పుడు ఒక చోట మేము బస చేసిన ప్రాంతమునకు బనూ లిహ్‌యాన్ ప్రాంతమునకు మధ్య ఒక పర్వతముండెను. అక్కడ అన్యారాధులుండేవారు. ఈ పర్వతమునెక్కి రాత్రి పూట పరిస్థితులపై నిఘా యుంటు, రక్షణకు తగిన చర్యలు తీసుకొనగల వ్యక్తి కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఅ చేసిరి. అనగా పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచాన వేస్తూ, హుజూర్(స)కు కావలసిన రక్షణ చర్యలు తీసుకోవడం, ఎలాంటి శత్రువుకు దాడి చేయుటకు అవకాశంను కల్పించకుండ జాగ్రత తీసుకోవడం కోసం పర్వతంపై పహార నిచ్చుటకు ఉండడం. ఆ రాత్రి నేను రెండు మూడు సార్లు ఈ పర్వతమునెక్కితినని హజ్రత్ సల్మా బిన్ అక్వ తెలిపిరి. అనంతరం మేము మదీనా చేరుకొంటిమి. వారింకా ఇట్లు తెలిపిరి. రిబాహ్ అను తన సేవకుని ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటెను పంపిరి. నేను హజ్రత్ తల్హా గుర్రముపై స్వారి చేస్తూ ఒంటెలతో పాటు ఈ గుర్రానికి నీళ్ళు త్రాగించుటకు బయలుదేరాను. ఉదయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెలపై అబ్దుర్రహ్మాన్ ఫిజారి మరియు అతనికి తోడుగా ఉన్న ఒక శత్రువుల తెగకు చెందినవారు దాడి చేసి, వాటికి కాపలగా ఉన్నవారిని హతమార్చి ఒంటెలన్నింటిని కొట్టుకపోయినారు. కథకుడు ఇట్లు తెలిపెను. ఓ రిబాహ్! ఈ గుర్రమును తీసుకొని వెళ్ళి దీనిని తల్హా బిన్ ఉబైదుల్లాహ్‌కు అందించుము. ఆ తరువాత అన్యారాధకులు మీ ఒంటెలను దోచుకున్నారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారమందించుము అని తెల్పిరి. ఆ తరువాత నేను ఒక ఒక మట్టి దిబ్బపై నిలబడి మదీనా వైపు ముఖము త్రిప్పి యా సబాహాహు అని మూడు సార్లు గట్టిగా పిలిచాను. అరబ్ ప్రజల ఆచారం ప్రకారం ఒకవేళ ఉదయం వేళ ఏ శత్రువైన దోచుకొనుటకు గాని, రక్తపాతం సృష్టించుటకు గాని వచ్చినచో శత్రువులను ఎదురించుటకు, వారిని తరిమి కొట్టుటకు తమ మిత్రపక్షకుల సహాయం కొరకు ఇలా గట్టిగా పిలుస్తుంటారు.

మరి కొందరు ఇలా తెల్పినారు. యుద్ధ ఆచారముల మేరకు రాత్రివేళ కాగానే యుద్ధంను ముగిస్తారు. తమ తమ స్థావరాలకు చేరుకుంటారు. సబాహాహును గూర్చిన ఇతర కథనాలు ఈ విధముగా గలవు. తదుపరి రోజు యుద్ధం కొరకు తమ వారిని సిద్ధం చేయుటకు సబాహాహు అని కూడ పిలుస్తాంటారు. అనగా ఒక మీరు యుద్ధం కొరకు సిద్ధం కాగాలరని దీని అర్థం. లుఘతుల్ అరబ్‌లో ఈ వివరణ పొందుపర్చబడింది. మొత్తానిరి మరల వారిట్లనిరి. అనంతరం నేను వారిని వెతుక్కుంటూ, వారిపై బాణములతో దాడి చేయుచు బయలు దేరితిని. అప్పుడు నిందించు పద్యములను కూడ నేను చదువుచుంటిని. اناابن الاكوع واليوم يوم الرضع నేను అక్వ కుమారుణ్ణి, దుష్టులను శిక్షించు రోజు ఇది. వారిలో నాకు ఎవరు కంటపడినా నేను బాణము విసరగా అది వారి భుజములోకి చేరుకునేది. అప్పుడు నేను మరల ఈ పద్యాన్ని పఠించేవాడిని. اناابن الاكوع واليوم يوم الرضع అనగా నేను అక్వ కుమారుణ్ణి, దుష్టులను

శిక్షించు రోజు ఇది. వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! నేను వారిపై బాణములు విసురుచు వారిని గాయ పర్చుచుంటిని. నా వైపు ఎవరైనా గుర్రముపై స్వారి చేయుచు వచ్చినచో నేను ఏదేని చెట్టు వద్దకు పరుగెత్తి, దాని క్రింద కూర్చునేవాడిని. అనగా చెట్టు చాటున దాచుకునేవాడిని. అలా నేను అతనిపై బాణముతో దాడి చేసి అతణ్ణి గాయపరచేవాడిని. తుదకు ఇరుకైన పర్వత దారి వచ్చినప్పుడు నేను పర్వతమెక్కి వారిపై నేను రాళు విసరడం మొదలు పెట్టితిని. వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెలను దోచుకొని పోవుచుండిరి. వీరు వారిపై దాడి చేయుండిరి. ఒంటరిగానే దాడి చేయుచుండెను. ముందుగా బాణాలతో దాడి చేసెను. ఆ తరువాత ఇరుకైన పర్వతపు దారిలో ప్రయాణిస్తుండగా వారిపై రాళ్ళతో దాడి చేస్తూ వారిని వెంబడించేవారు. చివరికి వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెలను వదిలిపెట్టి తమ ప్రాణాలను రక్షించుకొనుటకు పరుగులు తీయడం ప్రారంభించిరి. అనగా ఆ ఇరుకైన పర్వతపు దారి వలన వారు ముందుకు పరుగులు తీసిరి. ఒంటెలను వెనకాల వదిలి వేసిరి. వారు తమ మరియు నా మధ్యలో ఒంటెలను విడిచి పెట్టిరి. మరల నేను వారిపై బాణములు వరుసగా విసురుచుండగా, వారు తమ భారమును తగ్గించుకొనుటకు ముప్పై దుప్పట్లను, ముప్పై బర్ఛీలు పడవేసిరి. వారు ఏ వస్తువును పడవేసినను నేను వాటిపై గుర్తులు పెట్టేవాడిని. తద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులు ఆయా గుర్తుల ద్వారా నా వద్దకు చేరుకొందురని భావించితిని. శత్రువులు అలా పారిపోతూ పారిపోతూ చివరికి ఇంకా ఇరుకుగా ఉన్నటువంటి మార్గంలోకి ప్రవేశించిరి. అక్కడ వారికి బదర్ ఫిజారి కుమారులలో ఒకరు తారసపడెను. వారు అక్కడ కూర్చొని భోజనం చేయుచుండిరి. నేను మరొక మట్టి దిబ్బపై కూర్చొని యుంటిని. అప్పుడు ఫజారి వారితో నాకు కనిపిస్తున్న ఆ వ్యక్తి ఎవరు? అని వారిని ప్రశ్నించగా, వారు ఆ వ్యక్తి మమ్ములను చాలా ఇబ్బందులకు గురి చేయుచున్నాడు. అల్లాహ్ ప్రమాణం! ఈ వ్యక్తి ఉదయం నుండి మాపై వరుసగా బాణాలను విసురుతూనే ఉన్నాడు. అలా అతడు మా నుండి మా వస్తువులన్నింటిని స్వాధీనపర్చుకున్నాడు. అప్పుడు అతడు మీలో నుండి నలుగురు వ్యక్తులు అతని వైపు వెళ్ళవచ్చును కదా? అని సలహా ఇచ్చెను. హ్రజత్ సల్మా బిన్ అక్వ ఇట్లనిరి. వారిలో నుండి నలుగురు నా వద్దకు వచ్చినప్పుడు నేనెవరో మీకు తెలుసా? అని నేనడిగితిని. అందుకు వారు మాకు తెలియదు. నువ్వెవరివి అని ప్రశ్నించిరి. నేను సల్మా బిన్ అక్వను, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి ముఖమునకు గౌరవము ప్రసాదించిన అల్లాహ్ ప్రమాణముగా తెల్పుచున్నాను. నేను మీలో ఎవరిని పట్టుకోవాలన్నా పట్టుకోగలను. కాని మీరు నన్ను పట్టుకో దలచినచో పట్టుకోలేరు అని వారికి సమాధాన మిచ్చితిని. అప్పుడు ఆ నలుగురిలో ఒకరికి భయం పట్టుకొనెను. అందుకే అతడు అతడు చెప్పుచున్నది నిజమే అనిపిస్తుందని తమ తోటివారికి చెప్పగా, ఆ నలుగురు తిరిగి వెళ్ళిపోయిరి. నేను నా స్థానములోనే కూర్చుంటిని. ఇంతలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గుర్రములు చెట్ల మధ్యలో నుండి రావడమను నేను చూచితిని. వారిలో నాకు కనిపించిన మొదటి వ్యక్తి అఖ్రమ్ అసదీ(రజి). ఆ తరువాత వారి వెనుక హ్రజత్ అబూ ఖతాద అన్సారి(రజి). వారి తరువాత మిఖ్దాద్ బిన్ అస్వది కింది (రజి), నేను అఖ్రమ్ అనగా హ్రజత్ ముహ్రిజ్ గుర్రపు ముకుతాడు పట్టుకొనగా, అక్కడ కూర్చొని భోజనం చేస్తున్న శత్రువులందరు అక్కడి నుండి పారిపోయిరి. నా దృష్టిలో ఇక్కడ కొంత సంశయం గలదు. అక్కడ కూర్చొని భోజనం చేయుచున్న దోపిడి దారులు ముసల్మానులు వారిని సమీపించడం చూసి అక్కడి నుండి పారిపోయిరి. నేను ముహ్రిజ్‌తో ఇట్లంటిని. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు వచ్చేంత వరకు నువ్వు వారితో దూరముండుము. లేనిచో వారు నిన్ను హతమార్చుదురు. అతడిట్లనెను. ఓ సల్మా! నీవు అల్లాహ్, ప్రళయ దినమును నమ్ముచున్నచో, స్వర్గము సత్యమని, నరకము సత్యమని నీకు తెలిసినచో నువ్వు నేను అమరుడగుటకు అవరోధము కలిగించకుము. నేను అతణ్ణి విడిచిపెట్టగా అనగా ముహ్రిజ్‌ను, వారు అబ్దుర్రహ్మాన్ పరస్పరం యుద్ధము మొదలు పెట్టిరి. వారు అబ్దుర్రహ్మాన్‌తో పాటు అతని గుర్రమును గాయపర్చిరి. అబ్దుర్రహ్మాన్ తన బర్ఛీతో దాడి చేసి హ్రజత్ ముహ్రిజ్‌ను హతమార్చెను. ఆ తరువాత అతడు తమ వారిలో కలసిపోవుటకు అక్కడి నుండి వెనుకకు తిరుగుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వస్తున్నటు వంటి అనుచరులలో ఒకరైన హ్రజత్ అబూఖతాదహ్(రజి) హ్రజత్ ముహరిజ్(రజి)ను హతమార్చి నటువంటి అబ్దుర్రహ్మాన్ వెనుక వచ్చి, అతణ్ణి పట్టుకొని, బర్ఛీతో దాడి చేసి అతణ్ణి హతమార్చెను. హ్రజత్ సల్మా ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు గౌరవము ప్రసాదించిన అల్లాహ్ ప్రమాణముగా తెల్పుచున్నాను. నేను భయంతో వారిని వెంటాడుతూనే ఉన్నాను. నేను ఎంతగా వారిని వెంబడించననగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరుల గుర్రాల పరుగుతో వ్యాపించు దూళి కనిపించనంత దూరం వారిని వెంబడిస్తూ వెళ్ళాను. అనగా చాలా దూరం వెంబడించెను. చివరికి సూర్యాస్తమయం కంటే ముందే వారు నిళ్ళు గల ఒక లోయ వద్దకు చేరుకొనిరి. ఆ ప్రాంతమును జి ఖర్ద్ అని పిలుస్తారు. జంతువులను, సంపదను దోచుకొని పారిపోవుచున్న దొంగలు అక్కడ దాహం తీర్చుకోవాలని ప్రయత్నించిరి. వారు దాహంతో అల్లాడుచుండిరి. నేను వారిని వెంబడిస్తున్నట్లు వారు నన్ను చూచి, అక్కడ నుండి పారిపోయిరి. అలా నేను వారిని అక్కడి నుండి ఒక్క చుక్క నీరు కూడ త్రాగనివ్వలేదు. కనుక వారక్కడి నుండి మరో లోయ వైపు వేగంగా పరుగెత్తిరి. నేను కూడ వారిని వెంబడించసాగితిని. వారిలో ఏ ఒక్కరు చేజిక్కిన నేను అతని భుజములో బాణము విసిరేవాడిని. ఆ తరువాత నేను انا ابن الاكوع واليوم يوم الرضع అనే పద్యమును చదువుచుండేవాడిని. అనగా నేను అక్వ కుమారుణ్ణి, ఈ రోజు దుష్టులను శిక్షించు దినమని నేను అనేవాడిని. అందుకు వారు అక్వను అతని తల్లి కోల్పోవును గాక! నీవు ఉదయపు అక్వనేనా? ఉదయం నుండి మమ్ములను వెంబడించుచున్న వ్యక్తివేనా? అని ప్రశ్నించిరి. వీరు శత్రువులను గాయపర్చుచుండిరి. అందుకే వారు నీవు ఉదయపు అక్వవేనా? అని ఆశ్చర్యముతో ప్రశ్నించిరి. అందుకు నేను అవును అని, ఓ తన ప్రాణ శత్రువా? ఇతడే ఉదయపు అక్వ సమాధానమిచ్చితిని. అప్పుడు వారు రెండు అశ్వములను ఆ లోయలో విడిచిపెట్టిరి. నేను ఆ రెండింటిని కొట్టుకొంటూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొంటిని. నా కొరకు ఆమిర్ (రజి) ఒక పాత్రలో నీటిని మరొక పాత్రలో పాలను తీసుకొని వచ్చెను. అప్పుడు నేను ముందుగా వజూ చేసుకొని ఆ తరువాత ఆ పాలను త్రాగినాను. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోగా వారు (స) ఉదయం నేను ఆ దొంగలను పరుగెత్తించిన నీటి గుంట వద్ద వారు సల్లల్లాహు అలైహి వసల్లం వుండిరి. నేను అన్యారాధకుల నుండి విడిపించుకొన్న ఆ ఒంటెలు, వస్తువులన్నిటిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రోగు చేసినట్లు చూచితిని. అంతేగాకా హ్రజత్ బిలాల్(రజి) నేను వారితో విడిపించుకున్న ఒంటెలలో ఒక ఒంటెను వధించడను కూడ చూశాను. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కాళేయం, భుజపు మాంసమును కాల్చుచుండిరి. నేనిట్లంటిని. ఓ రసూలుల్లాహ్ సైన్యములోని వంద మందిని ఎంచుకునే అనుమతి నాకివ్వండి. ఎందుకనగా నేను వారిని వెంబడించి వారందరిని హతమార్చాలని, వారి లో ఏ ఒక్కరు కూడ వారి తెగ వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా చూసెదనని భావించుచున్నాను అని విన్నవించుకొంటిని. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా నవ్విరి. అప్పుడు అగ్ని కాంతిలో వారి పవిత్ర దంతములు కనిపించుచుండెను. వారిట్లనిరి. ఓ సల్మా! నీవిలా చేయగలవని నీవు భావించుచున్నావా? అని వారనిరి. అవును మీకు గౌరవము ప్రసాదించిన వాని ప్రమాణముగా! అని నేనంటిని. అప్పుడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. వారు ఘత్ఫాన్ సరిహద్దులను కూడ


దాటి ఉండవచ్చును అని తెల్పిరి.

మరొక కథనములో ఈ విధముగా గలదు. సల్మా బిన్ అక్వ అన్యారాధులపై దాడి చేయుటకు మరల ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుమతి కోరగా, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అక్వ కుమారుడా! నీవు వారిపై విజయము సాధించినప్పుడు వారిని వదిలివేయుము. వారిని క్షమించు. ఇప్పుడు వారిని వెంబడించి, వారిని హతమార్చడంలో ప్రయోజనమేమిటి?. ఇది ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శం. మొదటి విషయమేమనగా ముందుగా వారు ఒక్కరే ఒంటరిగా పోరాటం చేసిరి. ఆ తరువాత హజ్రత్ ముహ్రిజ్(రజి) పాల్గొనగా శత్రువుల వారిపై ఏదో విధముగా చాటుగా దాడి చేసి వారిని హతమార్చిరి. ముందుగా వారు వారి గుర్రాలను స్వాధీనం చేసుకొని వెనుదిరిగిరి. కాని మరల వారిపై దాడి చేయుటకు ప్రయత్నించగా వారు చాటుగా దాడిచేసి వారిని హతమార్చిరి. ఇందులో హజ్రత్ ముహ్రిజ్(రజి) వీరమరణం గాథ గలదు. రెండవది వారికి ధైర్యము అధికముగా గలదు. వారికి యుద్ధం చేయు విధానం కూడ తెలియును. అక్వ ఆ దోపిడి దారుల నుండి సామాగ్రియంతయు దోచుకొనెను. రెండవ విషయమేమనగా వారి సామాగ్రి అంతయు స్వాధినం చేసుకున్నప్పటికి వారిని వెంబడించి వారిని అంతమొందించుటకు ప్రయత్నించిరి. అందుకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడ్డుకొనిరి. వారి సామాగ్రియంతయు లభించినప్పుడు వారిని విడిచి పెట్టుమని ఆదేశించిరి. ఇది ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శం. ఎందుకనగా వారు రక్తపాతంను ఆశించడం లేదు. వారి ఉద్దేశమే ఇదికాదు. దోపిడి దారులు, శత్రువులు అన్నింటిని విడిచి పారిపోయినప్పుడు, వారిలో కొందరు గాయపడినప్పుడు, అక్కడ వారు ఎలాంటి యుద్ధంను చేయలేదు. ఎలాంటి రక్తపాతంను ప్రవహింప జేయలేదు.

మొత్తానికి మరల ఇట్లనిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా సంభాషించు చున్నప్పుడు, అనగా శత్రువులు పారిపోయినప్పుడు వారిని వెంబడించకుము అని హితబోధ చేయునప్పుడు బని ఘత్ఫాన్ తెగకు చెందిన ఒక వ్యక్తి అక్కడికి చేరుకొని, "దోపిడి దారుల కొరకు ఫలాన వ్యక్తి ఒక ఒంటెను వధించి, దాని చర్మమును తీయుచుండగా దూరముగా కనబడుచున్న దుమ్మును చూసి ముసల్మానులు వస్తున్నారని ఎవరో ఒకరు వారికి తెలుపగా వారు అక్కడి నుండి కూడ పారిపోయిరి" అని తెలిపెను. ఉదయం కాగానే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ రోజు అందరిలో ఉత్తమ స్వారి చేయువారు మన అబూ ఖతాద(రజి) అని, నడుచుటలో కూడ అందరికన్న వేగంగా నడుచువారు అబూ ఖతాద(రజి) అని, యుద్ధం చేయువారిలో సల్మా (రజి)అని తెల్పిరి. సల్మా (రజి) వారిని కష్టములో పడవేసెను. వారు ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు రెండు భాగాలను ఇచ్చిరి. ఒకటి స్వారి చేసినందుకు మరొకటి నడిచినందుకు. ఆ తరువాత మదీనాకు బయలు దేరునప్పుడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను తమ ఘస్వాన్ ఒంటెపై కూర్చోబెట్టుకొనిరి. మేము బయలు దేరగా అన్సారులలో ఒకరు, పరుగులో అతనిని మించిన వారు మరోకరు లేకుండిరి వారిట్లనిరి. ఎవరైన మదీనా వరకు నాతో పాటు పరుగెత్తగలరా? అని పిలిచెను. యుద్ధాలు, శత్రువుల సమస్యలు ఉన్నప్పటికి అనుచరులు తమ ఆనందం కొరకు ఆటల పోటీలలో పాల్గొనెవారు. ఒకరు మరొకరికి చిన్న పాటి చాలెంజ్‌లు కూడ చేసేవారు. తద్వారా సమయం కూడ గడిచిపోయేది. పైగా శత్రువుల ఒత్తిడి ప్రభావం కూడ దూరమయ్యేది. మొత్తానిరి వారిట్లనిరి. నాతో ఎవరైన పరుగు పందెంలో పోటి పడగలరా?. అతడు పదే పదే ఇలా చాలెంజ్ చేయుచుండగా నేను వారి చాలెంజ్‌ను విని నా ప్రక్కనున్న అనుచరుడిని ఉద్దేశిస్తూ నీవు ఒక గౌరవనీయుడిని గౌరవించవా? అని పలికితిని. అందుకు వారు నేను కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాకుండా మరెవరికి గౌరవమును ఇవ్వను అని సమాధానమిచ్నెను. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండా మరెవరికి నేను బయపడను అని సమాధానమిచ్చెను. అప్పుడు నేను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్ ! మా తల్లిదండ్రులు మీ కొరకు అర్పితమగును గాకా! ఆ వ్యక్తితోపోటి పడుటకు నాకు అనుమతి నివ్వండి అని విన్నవించుకొంటిని. అందుకు హుజూర్ (స) ఒకవేళ నీవు కోరుకున్నచో పోటిలో పాల్గొనుమని అనుమతినిచ్చిరి. అప్పుడు నేను ఆ వ్యక్తికి పదా పోటిలో పాల్గొందాం అని సమాధానమిచ్చితిని. మరల ఇట్లనిరి. నేను నా పాదాలను త్రిప్పి పరుగులు తీయడం ప్రారంభించాను. ఒకటి రెండు లోయల వరకు అతని వెనుకాలే పరుగెత్తాను, ఆ తరువాత కొంచం నెమ్మదిగా పరిగెత్తి నా శక్తిని కాపాడుకున్నాను. ఆ తరువాత మరల వేగంగా పరుగెత్తి వారిని చేరుకున్నాను. ఈ విధముగా ఈ పరుగు పందెం కొనసాగుచుండెను. వారు మదీనాలో అందరికన్న వేగంగా పరుగెత్తేవారు. మరల ఇట్లనిరి. నేను వేగంగా పరుగెత్తి అతనిని పట్టుకొని, అతని భుజంను వెనుకకు నెట్టి అల్లాహ్ ప్రమాణం నీవు ఓడిపోయావు అని సమాధాన మిచ్చితిని.

మరొక కథనములో ఇలా గలదు. బహుశా వారిట్లు తెల్పిరి. నేను మదీనా వరకు ముందుగానే పరుగెత్తాను. అక్కడ మేము కేవలం మూడు రాత్రులు నిద్ర చేసి ఆ తరువాత ఖైబర్ యుద్ధంనకు బయలు దేరాము.

తిబ్రి చరిత్ర ప్రకారం ఖైబర్ యుద్ధంను గూర్చిన వివరణ ఇలా గలదు. హజ్రత్ హాసిమ్ బిన్ అమ్రూ బిన్ ఖతాదా ఇలా ఉల్లేఖించిరి. జి ఖర్ద యుద్ధంలో అందరి కన్న ముందు గుర్రముపై స్వారి చేయుచూ శత్రువుల వద్దకు హజ్రత్ ముహ్రిజ్ (రజి) చేరుకొనెను. వారు బనూ ఉసైద్ బిన్ ఖుజమమా తెగకు చెందినవారు. హజ్రత్ ముహ్రిజ్ బిన్ నజ్‌లహ్‌ను అఖ్రమ్ అని కూడ పిలిచేవారు. అదే విధముగా మరి కొందరు వారిని ఖుమైర్ అని కూడ పిలిచేవారు. శత్రువుల చేసిన దోపిడిని గూర్చి ప్రకటణ వినగానే తోటలో కట్టివేసిన హజ్రత్ మహ్మూద్ బిన్ మస్‌లమ గుర్రము ఇతర గుర్రాల సకలింపును విని ఎగిరి గంతులు వేయుచుండెను. ఇది చాలా విలువైన, తర్ఫీద్ నేర్చుకున్న గుర్రము. బనూ అబ్దుల్ అష్‌ఆల్ తెగకు చెందిన మహిళలు ఈ విధముగా గుర్రము ఎగిరి గంతులు వేయడంను చూసి హజ్రత్ ముహ్రిజ్ (రజి)తో ఓ ఖుమైర్! మీరు ఈ గుర్రముపై స్వారి చేయుటకు శక్తిని కల్గియున్నారా? అని ప్రశ్నించిరి. ఆ గుర్రమును వారు (రజి) చూస్తుండిరి. అలా మీరు ముసల్మానులను మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఆగుర్రము పై స్వారి చేయుచూ చేరుకొనవచ్చును అని కూడ తెల్పిరి. అందుకు వారు అవును అని సమాధానమిచ్చిరి. అప్పుడు ఆ మహిళలు ఆ గుర్రమును వారికి అప్పగించిరి. అప్పుడు హజ్రత్ ముహ్రిజ్ (రజి) ఆ గుర్రముపై






స్వారి చేయుచు బయలుదేరినారు. వారు ఆ గుర్రపు ముక్కు త్రాడును వదిలి పెట్టగా వారు చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానుల వరకు చేరుకొనిరి. అలా వారి ముందు హజ్రత్ ముహ్రిజ్ (రజి) నిలబడిరి. మరల హజ్రత్ ముహ్రిజ్ బిన్ నజ్‌లహ్(రజి) ఇట్లనిరి. ఓ చిన్నపాటి సమూహమా! వేచి యుండుము. ఇతర ముహాజిర్లు, అన్సారులు మీతో కలిసిపోయేంత వరకు మీరు ఇక్కడే నిలబడుము. మరల కథకుడు ఇలా తెలిపెను. శత్రువులలో ఒకరు వారిపై చాటుగా దాడి చేసి వారిని హతమార్చెను. అప్పుడు ఆ గుర్రము భయంతో తిరిగి బనూ అబ్దుల్ అష్‌అల్ వీదులలోకి పరుగెత్తి దానిని కట్టివేసిన చోటు వద్దకు వెళ్ళి నిలబడినది. దానిని అప్పటి వరకు ఎవరు కూడ నిలవరించలేకపోయిరి. ఆ రోజు ముసల్మానులలో వారు కాకుండా మరెవరు కూడ అమరులు కాలేదు. హజ్రత్ మహ్మూద్ (రజి) గుర్రమునకు జుల్లమ్మాహ్ అను పేరు గలదు. మరొక కథనము ప్రకారం, హజ్రత్ ముహ్రిజ్ బిన్ నజ్‌లహ్ (రజి) అమరుడైన రోజు హజ్రత్ ఉక్కాషా బిన్ మిహ్‌సన్ గుర్రముపై స్వారి చేసెను. ఆ గుర్రమును జన్నాహ్ అని పిలిచేవారు. కొన్ని జంతువులు శత్రువుల నుండి తప్పించుకునేవి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్థావరం నుండి ప్రయాణం చేసి జి ఖర్ద పర్వతము వద్దకు చేరుకొనిరి. అక్కడికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు కూడ చేరుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరోజు, ఒక రాత్రి అక్కడే బస చేసిరి. సల్మా బిన్ అక్వ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్! మీరు నాకు 100 మంది సైన్యాన్ని ఇచ్చినచో నేను శత్రువులను హతమార్చి వారి జంతువులన్నింటిని స్వాధినం చేసుకొని వచ్చెదను అని విన్నవించుకొనెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడికి వెళ్ళెదరు?, ప్రస్థుతం వారు ఘత్ఫాన్ మధ్యంను సేవించుచున్నారు అని సమాధానమిచ్చిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను 100 మందిని ఒక బృందముగా వేరు చేసివారిలో ఒంటెలను పంచిపెట్టిరి. అనుచరులు వాటిని అహారముగా భుజించిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు బయలుదేరినారు.

శత్రువులను వెంబడించలేదు. వారిని వదిలిపెట్టిరి. శత్రువులను పారిపోవునట్లు చేసిరి. అక్కడ కేవలం హజ్రత్ ముహ్రిజ్ బిన్ నజ్‌లహ్ (రజి) అనుచరుడు ఒక్కడే అమరుడైనాడు. మరొక కథనములో గుర్రముపై స్వారి చేయువారిలో కూడ వీరొక్కరే అమరులైనారు. మొదటి కథనము కూడ ఇందుకు అనుగుణముగానే యున్నది.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సువైబిత్ బిన్ సాద్. వీరిని సువైబిత్ బిన్ హర్‌మలా అని కూడ అని పిలిచేవారు. హజ్రత్ సువైబిత్ బనూఅబ్దెదార్ తెగకు చెందినవారు. వీరి తల్లి గారి పేరు హునైదహ్. ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిన వారిలో వీరొకరు. చరిత్ర కారులలో అధికులు వీరిని ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసినవారిలో పరిగణించిరి.

హజ్రత్ సువైబిత్ మదీనాకు కూడ వలస పోయిరి. మదీనాకు వలస వెళ్ళిన తరువాత వీరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా అజ్‌లాని గృహములో బస చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సువైబిత్ మరియు హజ్రత్ ఆయిజ్ బిన్ మాఇజ్(రజి)లను సోదరులుగా చేసిరి. హజ్రత్ సువైబిత్ బదర్ యుద్ధముతో పాటు ఉహద్ యుద్ధములో కూడ పాల్గొనిరి.

హజ్రత్ ఉమ్మె సల్మా ఇట్లనిరి. హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందుటకు ఒక సంవత్సరం ముందే హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్‌హు సీరియాలోని బస్రా అనే ప్రాంతము వైపు వ్యాపార నిమిత్తం వెళ్లిరి. వారి వెంట నుఅయిమాన్, సువైబిత్ బిన్ హర్మలహ్ కూడ ప్రయాణించిరి. వీరిద్దరు బదర్ యుద్ధములో కూడ పాల్గొనిరి. నుఅయిమాన్ అన్నపానీయాల పనులు చూసుకునేవారు. సువైబిత్ అధికముగా భుజించు మనస్థత్వం గలవారు. వారు నుఅయిమాన్‌తో అన్నపానీయాల బాధ్యత నీదైనందున నాకు ఆహారము వడ్డించుము అని కోరిరి. ప్రయాణంలో అన్నపానియముల బాధ్యత నుఅయిమాన్‌కు అప్పగించినందున అన్నం వడ్డించుమని కోరిరి. అందుకు హజ్రత్ నుఅయిమాన్(రజి) హజ్రత్ అబూబకర్ రానంత వరకు నేను అన్నం పెట్టనని సమాధానమిచ్చిరి. నువ్వు నాకు అన్నం పెట్టనిచో నేను కోపం వచ్చేటట్లు చేస్తానని వారనిరి. గతంలో కూడ నేను ఈ ఘటనను సంక్షిప్తముగా మీ ముందు ప్రస్తావించాను. వీరు ప్రయాణించుచున్నప్పుడు వీరొక జాతి వద్ద నుండి వెళ్లుచుండిరి. మీరు నాతో నా బానిసను కొంటారా? అని అడిగిరి. అవునని వారనిరి. అతడు మాట్లాడే బానిస, నేను స్వతంత్రున్ని అని అనునని గుర్తుంచు కోవలెనని సువైబిత్ అనిరి. అతడు మీతో ఇట్లన్నప్పుడు మీరు అతనిని విడిచి పెట్టకూడదు. సరే అని వారు సమాధానమిచ్చిరి. పది ఆడ ఒంటెలకు వారు అతణ్ణి కొనుగోలు చేసిరి. వారు నుఅయిమాన్ వద్దకు వచ్చిరి. వారి మెడలో తాడు వేసిరి. అప్పుడు నుఅయిమాన్ ఈ వ్యక్తి మీతో హాస్యమాడుచున్నాడు. నేను స్వతంత్రున్ని, బానిసను కాదని విన్నవించుకొనెను. నువ్వు ఇలాగే చెప్తావని వారు మాకు ముందే చెప్పియుండిరని అంటూ వారు అతనిని పట్టుకెల్లిరి. హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్‌హు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు వారికి జరిగిన ఉదంతం చెప్పిరి. కావున వారు వారిని వెంబడించి వారి ఒంటెలను వారికి తిరిగిచ్చినుఅయిమాన్‌ను తిరిగి తీసుకొచ్చిరి. ఇటువంటి హాస్యములు కూడ అనుచరుల మధ్య జరిగేవని హుజూరె అన్వర్ అనిరి. వీరు తిరిగి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు ఈ విషయము చెప్పగా ఒక సంవత్సరం వరకు ఈ విషయము పట్ల నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి అనుచరులు నవ్వుకున్నారని కథకుడు తెలిపెను. (సునన్ ఇబ్నే మాజా కితాబుల్ అదబ్, బాబుల్ మజాఅ, హదీస్ 3719)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ విషయమును విని చాలా సమయం వరకు నవ్వుకొనిరి. ఒక సంవత్సరం వరకు ఈ హాస్యం కొనసాగెను. మొత్తానికి పైన తెలుపబడిన ఈ ఘటన ఒక చిన్న మార్పుతో ఇతర పుస్తకాలలో కూడ మనకు ఈ విధముగా లభించును. విక్రయించేవారు సువైబిత్ కాదు, హజ్రత్ నుఅయిమాన్ అని గలదు.

అనుచరుల ఈ ప్రస్తావన తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దైవవాణి وسع مکانک గురించి క్లుప్తంగా కొన్ని విషయములు నేను చెప్పదలచితిని. ఈ దైవవాణి వారికి వివిధ సందర్భములలో అందినది. అల్లాహ్ తాలా ఆరంభములో ఈ దైవవాణిని وسع مکانک అందించినప్పుడు కేవలం ఒకరిద్దరు మాత్రమే నా సమావేశంలో పాల్గొనేవారని, నా గురించి ఎవరికి తెలియదని హుజూర్ (అ) తెల్పినారు. (సిరాజే మునీర్, రుహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 73)

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

మరల వివిధ సందర్భములలో ఇతర దైవవాణులతో కూడ ఈ దైవవాణి وسع مكانك అందినది. అనగా మీ గృహాలను విస్తరింపజేయుము. ఈ దైవవాణితో పాటు అందిన ఇతర దైవవాణులలో శుభవార్తలు, మరియు దేవుని సహాయ సహకారములు మొ॥నవి వాటిని గూర్చి గలవు. ఈ పని చేయమని అల్లాహ్ తఆలా తమ ప్రవక్తలను ఆదేశించినప్పుడు అందుకు అల్లాహ్ తఆలా తన సహాయ సహాకారాలు అందించునని, వనరులను కూడ అందించునని దీని భావన. తదనంతరం అది పూర్తి అగునని మన అనుభవం. ఎంతటి వైభముతో అల్లాహ్ తాలా ఈ దైవవాణిని పూర్తి చేసినాడో, నేటికి పూర్తి చేస్తున్నాడో అహ్మదియ్య చరిత్రయే ఇందుకు నిదర్శనం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతి తక్కువ స్థాయి బానిసలమైన మనకు అనేక సందర్భాలలో అల్లాహ్ తాలా ఈ దైవవాణిని పూర్తి చేసి చూపడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా అందించే ప్రతి దైవవాణి, శుభవార్త మొ॥నవన్నియు వాస్తవానికి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ధర్మము మరియు ఇస్లాం వ్యాప్తికి, అభివృద్ధికి చెందిన ఒక శుభవార్త అనబడును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా ఇస్లాం సందేశమును ప్రపంచంలో వ్యాపింపజేయు శుభ సందేశంను అందించిరి. మనం వేయుచున్న ప్రతి అడుగు, అభివృద్ధి అల్లాహ్ తాలా ఇస్లాంను ప్రపంచంలో వ్యాపింపజేయుటకు అల్లాహ్ తాలా ఏర్పాటు చేసుకున్న ఒక ప్రణాళికలో భాగమే.

ఈ సంక్షిప్త ఉపోద్ఘాతం తరువాత నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ దైవవాణి وسع مكانك ని గూర్చి ప్రస్తావించెదను. ఖిలాఫత్ యు,కేకు ప్రస్థానం చేసిన తరువాత బ్రిటన్‌లోగాని, యూరప్‌లో గాని, అమెరికాలో గాని, ఆఫ్రికాలో గాని, ప్రపంచములోని ఇతర దేశాలలో జమాఅత్ వ్యాపించడంతో పాటు నిర్మాణాలు కూడ చేపట్టారు. అల్లాహ్ తాలా మనకు ప్రాంతాలను కూడ ఏర్పాటు చేశాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు ప్రస్థానము చేసి ఇక్కడికి వచ్చినప్పుడు అల్లాహ్ తఆలా తన అద్భుతమైన విశాల సహాకారమును చూపెను. ఇస్లామాబాద్‌లో 25 ఎరకాల భూమిని కొనుగోలు చేయుటకు జమాఅత్‌ను అనుగ్రహించెను. అనంతరం ఇందులో మరో ఆరు ఎకరాలు కూడ చేర్చెను. అక్కడ జల్సా కూడ జరిగేది. కొన్ని కార్యాలయాలు, సేవకుల నివాస స్థలాలు కూడ ఏర్పాటు చేయడమైనది. ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ (రహ్మ) గారి కొరకు ఒక భవమును కూడ నిర్మించారు. కొన్ని కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక నమాజ్ సెంటర్ కోసం మస్జిద్‌ను కూడ నిర్మించడం జరిగింది. 1985లో నేను ఒక్కసారి ఇక్కడికి వచ్చినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబెహ్ (రహ్మ) గారు ఇది చాలా మంచి ప్రదేశం. అల్లాహ్ తాలా మనకు ఇక్కడ కేంద్రీయ కార్యాలయము ఏర్పాటు చేయుటకు అనుకూలముగా సమాకూర్చినాడని తెల్పిరి. బహుశా ఇలాంటి పదాలు అన్నారు. ఇక్కడ క్రమ బద్ధంగా కేంద్రము ఏర్పాటు చేయాలనే ఉద్ధేశము కూడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహుకు యుండెను అని నాకు గట్టి నమ్మకము గలదు, ఇతరులు కూడ ఈ విషయాన్ని తెల్పినారు. మొత్తానికి ప్రతి పనికి అల్లాహ్ తఆలా ఒక ఘడియ విధించియుండును. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడు ఇస్లామాబాద్‌లో క్రొత్త నిర్మాణములు జరిగినవి. మెరుగైన సౌకర్యములతో కొన్ని కార్యాలయములు నిర్మించబడినవి. మస్‌జిద్ కూడ నిర్మించబడెను. వర్తమాన ఖలీఫా నివాసము నిర్మించబడెను. జీవిత సమర్పితులు, సేవల కొరకు గృహములు కూడ నిర్మించబడినవి.

లండన్‌లో గృహాలను తాత్కాలిక కార్యాలయములుగా ఉపయోగించ సాగిరి. చిన్న చిన్న గదులలో చాలా ఇబ్బందులు ఉండేవి. అధిక కార్యకలాపాల వలన చోటు తక్కువగా అనిపించేది. పైగా ఇక్కడి గృహాలు నివాసం కొరకు నిర్మించబడ్డాయి. కాని మీరు వాటిని కార్యాలయాలుగా మార్చినారు. కావున మీరు త్వరగా కార్యాలయాలను నిర్మించుకొండి అని కౌన్సిల్ కూడ అభ్యంతరం వ్యక్తం చేసేవాడు. అప్పుడప్పుడు ఇలాంటి తాఖీదులు వచ్చేవి. ఈ నూతన నిర్మాణాల వలన గృహాలలో ఏర్పాటు చేసిన నాలుగైదు కార్యాలయాలు ఇస్లామాబాద్‌కు మార్చడం జరిగింది. ఇంకా ఇస్లామాబాద్‌లోని నిర్మాణాలతో పాటు ఫారణ్‌హమ్‌లో కూడ ఒక పెద్ద రెండతస్థుల భవనమును అల్లాహ్ తఆలా జమాఅత్‌నకు ప్రసాదించెను. ఇందులో ప్రెస్ కూడ పని చేయుచున్నది. రెండు మూడు మైళ్ల దూరాన ఈ భవనమున్నది. ఇంకొన్ని కార్యాలయములు కూడ వున్నవి. ఇవియే గాకుండా మరొక ఒక పెద్ద భవనమును కొనుగోలు చేయు అనుగ్రహమును ఖుద్దాముల్ అహ్మదియ్యకు అల్లాహ్ తాలా అందించెను. గతంలో కూడ సభా ప్రాంగణము కొరకు 200ల ఎకరాలలో హదీఖతుల్ మహ్దీని కూడ కొనుగోలు చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించెను. అది కూడ సమీపములోనే గలదు. లండన్‌లో యున్న జామిఅ ఇక్కడి నుండి స్థాన చలనమయ్యెను. అతి తక్కువ ధరకే మెరుగైన వాతావరణము, సౌకర్యములతో కూడ ప్రస్తుత స్థలము అల్లాహ్ అందించెను. సుమారు 30 ఎకరాల స్థలమిది. ఈ భూములన్ని ఇస్లామాబాద్ నుండి 10 నుండి 20 నిమిషాల ప్రయాణ దూరములో యున్నవి. ఇస్లామాబాద్ నిర్మాణ ప్రణాళికతో పాటు ఈ స్థలములన్నిటిని కొనుగోలు చేయుటకు ముందస్థుగా ఎలాంటి ప్లానింగ్ చేయలేదు. ఈ స్థలములన్ని ఒకే ప్రాంతములో లభించడం మొదలైనది. కేంద్రముతో పాటు అల్లాహ్ తఆలా ఇతర భవనములను కూడ ప్రసాదించెను. జామిఅ కూడ సమీపములో యుండుట అనివార్యమే. ఈ భవనములన్ని ఒకే ప్రాంతములో లభించుటను అల్లాహ్ తఆలా శుభదాయకము చేయుటకు దుఆ చేయగలరు.

వర్తమాన ఖలీఫా నివాస గృహము, కార్యాలయములు కూడ అక్కడే నిర్మించబడినవని నేనింతకు ముందే చెప్పినాను. పెద్ద మస్‌జిద్ కూడ నిర్మించబడెను. కావున నేను కూడ కొన్ని రోజులలోనే లండన్ నుండి ఇస్లామాబాద్ వెళ్లిపోతాను. నేను అక్కడ ఉండుట కూడ అన్ని విధాలుగా శుభదాయకంగా ఉండునట్లు దుఆ చేయగలరు. అల్లాహ్ తలా ఎల్లప్పుడు తన అనుగ్రహములను కురిపించును గాకా!, అల్లాహ్ తఆలా ఇస్లామాబాద్ నుండి ఇస్లాం పనులను మరింత వేగవంతం చేయుగాక! وسع مكانك అనే ఈ దైవవాణి కేవలం నిర్మాణాలను వ్యాపింపజేయడమే గాకుండా ఇతర ప్రణాళికలను కూడ వ్యాపింపజేయుటకు అనుకూలముగా నుండును గాకా! ఇక్కడ నేను తెలియజేయు మరొక విషయమేమనగా మస్జిద్ ఫజల్ చుట్టు ప్రక్కల ఉన్నటువంటి పొరుగువారికి నమాజ్ కొరకు వచ్చునట్టి వారి వాహనాల వలన ఎల్లప్పుడు ఇబ్బంది కలుగుతుండేది. కావున ఇక్కడి నూతన కేంద్రములో చుట్టు ప్రక్కల ఉన్నటువంటి పొరుగు వారికి ఎలాంటి ఇబ్బంది కలుగదు. నమాజ్‌కు వచ్చువారు కూడ ఎలాంటి ఇబ్బందులకు గురి చేయుకుండా తగిన విధముగా నడుచుకోవాలి. చుట్టు ప్రక్కల వారు ఇక్కడికి వచ్చినచో ట్రాఫిక్ నియమాలను, పొరుగు వారిని దృష్టి యందుంచుకోగలరు. ఈ ప్రణాళికలను, అక్కడికి మారుటను అల్లాహ్ తఆలా అన్ని విధాలా శుభదాయకము చేయుటకు దుఆ చేయగలరు.

జుమా విషయానికి వచ్చినచో బైతుల్ ఫుతుహ్‌కు వచ్చి నేను జుమా నమాజ్ చదువించెదను. ఇన్షా అల్లాహ్. ఇస్లామాబాద్‌లో ఎవరెవరు, ఎప్పుడెప్పుడు జుమా సలపాలి అనే విషయాన్ని ఒక ప్రణాళిక బద్ధముగా తరువాత వారికి సమాచారం అందించబడును. అక్కడి చుట్టు ప్రక్కల ఉన్నటువంటి జమాఅత్ సభ్యులు ఇస్లామబాద్‌కు వచ్చి జుమా సలుపుదురు. అక్కడి చుట్టు ప్రక్కల వారు ఎవరైన అక్కడికి చేరుకొని చదువదలచుకున్నచో చదువవచ్చును. ఇస్లామాబాద్‌కు 20 కీలో మీటర్ల దూరంలో ఉన్నవారికి అవకాశం లభిస్తుంది. వారు అక్కడ జుమా నమాజ్ సలుపవచ్చును. ఇందుకు చెందిన పూర్తి వివరములు అమీర్ గారి ద్వారా సదర్ జమాఅత్‌లకు అందును. 20 కిలోమీటర్లకు పైబడిన జమాఅత్ వారు ఇస్లామాబాద్‌లో ఏవిధముగా, ఎప్పుడెప్పుడు జుమా చదువవలెనో ఇందుకు తగిన నిర్ధేశాలు కూడ ఇవ్వబడును. కావున అల్లాహ్ తఆలా ఈ ప్రాంతమును అన్ని విధాలా శుభదాయకము చేయుటకు దుఆ చేయగలరు.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## అల్లాహ్ తఆలా ఉనికి

### (దైవ ఏకత్వము – ప్రపంచ మతాలు)

قُلۡ یٰۤاَہۡلَ الۡکِتٰبِ تَعَالَوۡا اِلٰی کَلِمَۃٍ سَوَآءٍۢ بَیۡنَنَا وَبَیۡنَکُمۡ اَلَّا نَعۡبُدَ اِلَّا اللّٰہَ وَلَا نُشۡرِکَ بِہٖ شَیۡئًا وَّلَا یَتَّخِذَ بَعۡضُنَا بَعۡضًا اَرۡبَابًا مِّنۡ دُوۡنِ اللّٰہِ ؕ فَاِنۡ تَوَلَّوۡا فَقُوۡلُوا اشۡہَدُوۡا بِاَنَّا مُسۡلِمُوۡنَ۔

(ఆలె ఇమ్రాన్:65)

کس قدر ظاہر ہے نور اُس مَبدأُ الأنوار کا  بن رہا ہے سارا عالَم آئینہ ابصار کا
چاند کو کل دیکھ کر مَیں سخت بے کل ہوگیا  کیونکہ کچھ کچھ تھا نشاں اُس میں جمالِ یار کا
ہے عَجب جلوہ تری قدرت کا پیارے ہر طرف  جس طرف دیکھیں وہی رہ ہے ترے دیدار کا

కాంతుల ప్రత్యక్ష కేంద్రమైన అతని కాంతి ఎంత స్పష్టమైనది. ప్రపంచమంతయు ఆ కాంతులకు దర్పణమగుచున్నది. నిన్న చంద్రున్ని చూచి నేను చాలా ఆశ్చర్యపడ్డాను. ఎందుకనగా అందులో స్నేహితుని సౌందర్య చిహ్నాముండెను. ఓ ప్రియతమా! నలు వైపుల నీ శక్తి మహిమ విచిత్రముగా యున్నది. ఎటు చూచినా నిన్ను తిలకించే దారియే కనిపించుచున్నది. (దుర్రె సమీన్)

అల్లాహ్ తఆలా మానవున్ని సర్వోన్నత ప్రాణిగా సృష్టించి అతని జన్మ ఉద్దేశము وَمَا خَلَقۡتُ الۡجِنَّ وَالۡاِنۡسَ اِلَّا لِیَعۡبُدُوۡنِ అని సూచించెను. అనగా నేను మానవుని వివిధ దశలను నా ప్రార్థన కొరకు మాత్రమే, సంపూర్ణ దాసుడగుటకే పుట్టించినాను.

అల్లాహ్ తఆలాను సరియైన రీతిలో ప్రార్థించు, అతని సంపూర్ణ, విధేయ దాసునిగా అగుటకు మొదట అతన్ని గుర్తించి, అతని ఉనికి, లక్షణముల జ్ఞానము కొంత మేరకు పొందవలసిన అవసరమున్నది. ఇందుకు ప్రతి కాలములో, ప్రతి దేశము, జాతిలో సమయానుసారము తమ ప్రవక్తలను పంపు ఏర్పాటు అతడు స్వయముగా చేసినాడు. తద్వారా మానవుడు అతని జ్ఞానమును పొంది, అతనితో సంబంధమును ఏర్పరచుకోవచ్చును.

దీని గురించి అల్లాహ్ తఆలా ఇట్లనెను.

وَلَقَدۡ بَعَثۡنَا فِیۡ کُلِّ اُمَّۃٍ رَّسُوۡلًا اَنِ اعۡبُدُوا اللّٰہَ وَاجۡتَنِبُوا الطَّاغُوۡتَ (అన్నహ్ల్:37) అనగా నిశ్చయముగా ప్రతి పక్షములో ఒక ప్రవక్తను మేము పంపితిమి. అల్లాహ్‌ను ఆరాధించుము, విగ్రహాల దరి చేరకుము. (అని వారు ఉపదేశించుచుండిరి) ఈ రకంగా వివిధ ప్రాంతములు, వివిధ కాలములు, వివిధ ప్రజలలో అవతరించిన ఋషి, ముణి, అవతారులు, సందేశహరుల సంయుక్త బోధన దైవ ఏకత్వమును కలిగియుండెను. ఫలితముగా దైవ ఏకత్వమే సర్వ మతాలకు పునాది, వాటి బోధనల సారాంశమైనది.

గౌ॥ శ్రోతలారా! దైవ ఏకత్వమనగా ఏమిటో మొదట మనము చూడవలసిన అవసరమున్నది. ఈ కాలపు అవతారుడు, దైవ జ్ఞాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవ ఏకత్వమును వర్ణించుచు ఇట్లనిరి.

"ఏ అంగీకారముతో మోక్షము ముడిపడియున్నదో, మనతో అల్లాహ్ తఆలా ఆశించు నిజమైన దైవ ఏకత్వ అంగీకారము ఏమనగా అల్లాహ్ తఆలాను అతని ఉనికిపరంగా ఏ వస్తువును కూడ  అనగా విగ్రహము కావచ్చును, మానవుడు కావచ్చును, సూర్యుడు కావచ్చును, చంద్రుడు కావచ్చును లేదా తన మనసు కావచ్చును లేదా తన ప్రణాళిక, కుట్ర, మోసము నుండి పవిత్రునిగా భావించుట. అతనకెదురుగా ఏ శక్తివంతున్ని భావించకూడదు, ఏ ఆహార నొసంగున్ని నమ్మకూడదు, ఏ గౌరవమిచ్చువానిని, అవమానించువానిని ఆలోచించకూడదు, ఏ సహాయకున్ని, ఏ సానుభూతిపరున్ని అంగీకరించక పోవడం. రెంవడవదేమనగా తన ప్రేమను అతనికి ప్రత్యేకించడం, తన ప్రార్థనను అతనికే కేటాయించడం, తన నిరాడంబరతను అతనికే కేటాయించడం, తన ఆశలను అతనితోనే జోడించడం, తన భయమును అతనికే పరిమితం చేయడం. ఏ దైవ ఏకత్వము కూడ ఈ మూడు రకాల విశిష్టత లేనిదే సంపూర్ణము కాదు. ఒకటి ఉనికి పరంగా దైవ ఏకత్వము. అనగా అతని ఉనికికి పోటీగా సకల వస్తువులను శూన్యముగా భావించడం, మిగతా వాటన్నిటిని నాశనమగు, వాస్తవరహితమైనవిగా భావించడం. రెండవది లక్షణముల పరంగా దైవ ఏకత్వము. అనగా సంరక్షణ, దైవత్వ లక్షణాలు అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికి అంగీకరించకూడదు, బాహ్యములో వివిధ సంరక్షకులు, ప్రయోజకులుగా కనిపించే వారందరు అతనిచే కొనసాగుచున్న వ్యవస్థ అని నమ్మడం. మూడవది తన ప్రేమ, స్వచ్ఛత పరంగా దైవ ఏకత్వము. అనగా ప్రేమ మొ॥ వంటి ప్రార్థన విషయాలలో మరెవ్వరిని చేర్చకపోవడం, అతనిలోనే లీనమవడం".

(సిరాజుద్దీన్ ఈసాయి కె చార్ సవాలోంకా జవాబ్ – రూహాని ఖజాయిన్ 12/349,350)

ఇంతకు మించి దైవ ఏకత్వ సంపూర్ణ, స్పష్టమైన పరిచయం చేయరాదు.

గౌ॥ శ్రోతలారా! మనము వివిధ ధర్మములను పరిశీలించినప్పుడు ప్రతి ధర్మపు ప్రాథమిక బోధన దైవ ఏకత్వముపై యున్నదని స్పష్టముగానే తెలుస్తున్నది. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

وَسۡـَٔلۡ مَنۡ اَرۡسَلۡنَا مِنۡ قَبۡلِکَ مِنۡ رُّسُلِنَاۤ اَجَعَلۡنَا مِنۡ دُوۡنِ الرَّحۡمٰنِ اٰلِـہَۃً یُّعۡبَدُوۡنَ۔

(జుఖ్‌రుఫ్:46) అనగా మేము నీ కంటే ముందు తమ ప్రవక్తలలో నుండి పంపినవారిని ఇట్లడుగుము. మేము దయామయునికి తప్ప మరో ఆరాధ్య దైవములను చేసివుంటిమా ? వారి ఆరాధనా చేయబడుచుండెనా ?

అల్లాహ్ తఆలా అనుగ్రహాముతో నేనిప్పుడు సమయానుసారము హిందు మతము, క్రైస్తవ, సిక్కు, ఇస్లాం మతాల బోధనలను మాత్రమే వివరింతును.

### హిందు మతము:

అన్నిటి కంటే ముందు నేను శ్రీ కృష్ణ మహరాజ్ బోధన వైపు ప్రజల దృష్టిని మరల్చదలచితిని. శ్రీ కృష్ణ తన శిష్యుడు అర్జున్ ద్వార దైవ ఏకత్వ బోధనను ఇట్లు తెలిపిరి.

అనగా విశ్వవ్యాప్తముగా ఈశ్వరుడే యున్నాడు. అతడే ఆత్మలను శరీరములలో ప్రవేశింపజేసి విశ్వవమునంతటిని తన శక్తితో నిడిపంచును. ఓ అర్జునా! అతనిని పూర్తిగా శరణు పొందుము. అతని అనుగ్రహముచే నీవు దివ్యమైన శాంతిని, దివ్యము, శాశ్వతమైన స్థానమును పొందుదువు. (భగవత్ గీతా అధ్యా:18, శ్లో॥61,62)

పవిత్ర ఖుర్‌ఆన్ కూడ ఇదే బోధనను ఇచ్చెను. وَمَنۡ یَّتَوَکَّلۡ عَلَی اللّٰہِ فَہُوَ حَسۡبُہٗ۔ అనగా అల్లాహ్ తఆలాను పూర్తిగా నమ్మి, విశ్వసించి అతని శరణములో వచ్చునో అతనికి ఆ ఉనికియే సరి పోవును. అల్లాహ్ ఇట్లనెను.

یٰۤاَیَّتُہَا النَّفۡسُ الۡمُطۡمَئِنَّۃُ۔ ارۡجِعِیۡۤ اِلٰی رَبِّکِ رَاضِیَۃً مَّرۡضِیَّۃً۔ فَادۡخُلِیۡ فِیۡ عِبٰدِیۡ۔ وَادۡخُلِیۡ جَنَّتِیۡ۔

(అల్ ఫజర్:28–31) అనగా ఓ సంతృప్తి ఆత్మా! సంతోషించుచు, సంతోషమును పొందుచు తమ ప్రభువు వైపు తిరిగి పొమ్ము, నుక నా దాసులలో చేరిపొమ్ము, నా స్వర్గములో చేరిపొమ్ము.

మరొక ప్రఖ్యాత శ్లోకము గలదు. అనగా దేవుని ఉనికి ఒక్కటే. కాని విభిన్న నామములతో అతన్ని పిలుస్తారు.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లనెను. اَللّٰہُ لَاۤ اِلٰہَ اِلَّا ہُوَ ؕ لَہُ الۡاَسۡمَآءُ الۡحُسۡنٰی۔ (తాహా:9) అనగా అల్లాహ్ అతనికి తప్ప మరో ఆరాధ్య దైవము లేదు. అందమైన నామములన్ని అతనివే.

భగవత్ గీతాలో ఏకైక దేవుని ఏ లక్షణములు ప్రస్తావించబడినవో అవే పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవు. అనగా మానవ జీవిత ఉద్దేశము దేవుడే, అతడు సంరక్షకుడు, అతడు అధినేత, అతడు సాక్షి. అతడే ఆశ్రమము, శరణము, అతడే నిజమైన మిత్రుడు, అతడే మొదలు, అతడే అంతము. అతడే నిధి, అతడే స్వయంభువు, సర్వ స్థితికి కారణడు.

అనగా గీతాలో ప్రస్తావించబడిన లక్షణములన్నియు పవిత్ర

ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించబడినవే. శ్రీ కృష్ణ మహరాజ్ వలె శ్రీ రాంచందర్ జీ మహరాజ్ కూడ అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు, భారత దేశ వాసులను పాపముల నుండి పవిత్రులుగా చేయుటకు అల్లాహ్ తఆలా తరపున అవతరించబడిన అవతారులే. కాని వారిని విశ్వసించేవారు కూడ శ్రీ కృష్ణ వలె దేవునిగా నిర్ణయించి వారిని పూజించడం మొదలు పెట్టినారు. వాస్తవానికి వీరిద్దరు ఎన్నడు దేవునిగా ప్రకటించుకోలేదు. తమను తాము మానవులుగా పేర్కొన్నారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దైవాదేశానుసారము ఇట్లు ప్రకటించుకొనిరి. قُلْ إِنَّمَا أَنَا بَشَرٌ مِّثْلُكُمْ అనగా నేను మీ వలె ఒక మానవున్నే.

శ్రీ రాంచదర్ మహరాజ్ కూడ ఇట్లనిరి. అనగా నేను తనను తాను కేవలం ఒక మానవునిగా, దశరథ్ కుమారునిగా మాత్రమే ఎరుగుదును. (యుద్ధ కాండము: 11:117)

ఇంకా శ్రీ రాంచదర్ మహరాజ్ స్వయముగా తనను తాను ఏకైక దేవుని సేవలో సమర్పించుచు ఇట్లనిరి. అనగా ప్రపంచమంతా ఆశ్రయము, కేంద్రము ఆ ఏకైక, సాటి లేని దేవుని శరణములో గలదు. నన్ను నేను సమర్పించుచున్నాను. అల్లాహ్ కొరకు నేను నా బంధువులను, నగదును, ధనమును వీడుచున్నాను. నా జీవితమంతయు, నా విశ్రాంతి మొత్తము దేవునికి అప్పగించుచున్నాను. (యుద్ధ కాండము:19:5-7)

శ్రీ కృష్ణ మహరాజ్ అల్లాహ్ తఆలా సందేశహరుడు, అవతారుడు, దైవ ఏకత్వవాదిగా యున్నట్లే శ్రీ రాంచందర్ మహరాజ్ కూడ అల్లాహ్ తఆలాపై నమ్మకము కలిగియుండిరి. వారు ఎన్నడు తనను తాను దేవునిగా ప్రకటించుకోలేదు. ఒక మానవునిగా పేర్కొని దైవ ఏకత్వ వాదిగా తనను ఏకైక దేవునికి అప్పగించిరి. అనగా వారు స్వయముగా ఒక సంపూర్ణ మానవులుగా యుండిరి.

క్రైస్తవ మతము:

గౌ॥ శ్రోతలారా! ఇదే విధముగా హజ్రత్ మూసా అలైహిస్సలాంపైన అవతరించిన శాసన పుస్తకము తౌరాత్ కూడ దైవ ఏకత్వమును బోధించును. వారి తరువాత వచ్చిన అనేక సందేశహరులు అలైహిముస్సలాం కూడ మూసా బోధనలను వ్యాపించుచు దైవ ఏకత్వమును బోధించెను. తుదకు మూసా పరంపరలో చివరి ప్రవక్త హజ్రత్ ఈసా అలైహిస్సలాం కూడ దైవ ఏకత్వమును బోధించిరి. కనుక ఇంజీల్‌లో పదే పదే దైవ ఏకత్వమును బోధించిరి. కేవలం కొన్ని సూచనలను మాత్రమే మీ ముందు ప్రవేశపెట్టుచున్నాను.

యుహన్నా ఇంజల్‌లో ఇట్లు వ్రాసి యున్నది. ఏకైక సత్యమైన దేవుడవైన నిన్ను, నీవు పంపిన యుసు మసీహ్‌ని గుర్తించగడమే శాశ్వతమైన జీవితము. (యుహన్నా 3:17) అనగా దేవుడు ఒక్కడే. ఆకాశము భూమిలో అనేకులు దేవుళ్లు అనబడతారు. చాలా దేవుళ్లుగా పేర్కొనబడినారు. కాని మా దృష్టిలో దేవుడు ఒక్కడే యున్నాడు. (గ్రంథియో 6, 4:8)

ఇంకా ఇట్లు వ్రాసియున్నది. ప్రపంచమును, దాని వస్తువులన్నిటిని పుట్టించిన ఆకాశము, భూమికి అధినేత అయిన దేవుడు చేతులతో సిద్ధమైన మందిరములలో యుండడు. (ఆమాల్ 17:24)

గౌ॥ శ్రోతలారా! హజ్రత్ యుసు మసీహ్ దైవ ఏకత్వ బోధనకు విరుద్ధముగా ప్రస్తుత క్రైస్తవ మతములో కొనసాగుచున్న అన్యారాధన విశ్వాసము తస్లీస్ (త్రిమూర్తి) ను తరువాత క్రైస్తవులు మొదలు పెట్టినారు. పోలూస్ రసూల్ దీనికి బాధ్యుడు. క్రైస్తవ మతములో అన్యారాధన విశ్వాసమును చేర్చినాడు. కనుక ప్రపంచ ప్రఖ్యాత శాస్త్ర వేత్త ఇస్‌హాఖ్ న్యూటన్ గురించి ఇట్లు అంటుంటారు. వారు మొదట వారసత్వములో లభించిన క్రైస్తవ విశ్వాసములకు కట్టుబడి యుండిరి. కాని తరువాత వారు తమ విశ్వాసమును తెలివి, నిదర్శనముతో పరీక్షించి, వివేకముతో విజ్ఞానముతో పరిశీలించగా తస్లీస్ విశ్వాసము బూటకమని నిరూపితమైనది. దానిని వారు బహిరంగంగా వ్యక్తపరచడం మొదలు పెట్టిరి. అప్పుడు ఇస్‌హాఖ్ న్యూటన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటిలో నకు ఫెలో గా ఎన్నికైరి. కాని వారు తస్లీస్‌నకు విరుద్ధముగా తమ అభిప్రాయమును ప్రస్తావించడం మొదలు పెట్టినప్పుడు వారు తమ విశ్వాసమును వీడాలని లేదా తమ అభిప్రాయాలను వీడి తాను బద్ధ క్రైస్తవుడనని ప్రమాణము చేయాలని బలవంతము చేయబడిరి. కాని వారు ఫెలోషిప్‌ను వదిలి పెట్టుటకే ప్రాధాన్యతనిచ్చిరి. దాని ఫలితముగా వారికి లభించే భారీ వార్షిక ఉపకార వేతనమును పోగొట్టుకోవలసి వచ్చినది. వాస్తవమేమనగా క్రైస్తవ మత తస్లీస్ విశ్వాసమునకు హజ్రత్ యుసు మసీహ్ దైవ ఏకత్వ బోధనతో ఎలాంటి సంబంధము లేనే లేదు.

బాబా నానక్ దైవ ఏకత్వ బోధన:

ఈ కాలములో బాబా నానక్ గారు కూడ ఇదే దోధనను అందించిరి. గురు గ్రంథ్ సాహెబ్‌లో ఒక చోట ఇట్లు వ్రాసి యున్నది.

اوّل اللہ نور اپایا قدرت دے سب بندے     اک نور تے سب جگ اُپجیا کون بھلے کون مندے

(గురు గ్రంథ్ సాహెబ్:1349) అనగా దైవుని ఉనికి ప్రథమం. అతని కాంతి, శక్తితోనే మానవులందరున్నారు. ఒకే కాంతితో ప్రపంచమంతా పుట్టినది. కనుక ఒకరిని మంచి, మరొకరిని చెడు అని అనుట సమంజసము కాదు. అందరిని ప్రేమించుటయే దేవున్ని ప్రేమించుట అనబడును.

పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల ఈ అంశము విభిన్న రకాలుగా ప్రస్తావించబడెను. ఒక చోట అల్లాహ్ తఆలా ఇట్లనెను. اَللّٰهُ نُوْرُ السَّمٰوٰتِ وَالْاَرْضِ (అన్నూర్) అనగా అల్లాహ్‌యే ఆకాశముల, భూమి కాంతి. అనగా ప్రతి చోట ఆ వాహె గురు అల్లాహ్ తఆలా మహిమ గలదు. గురు గ్రంథ్ సాహెబ్‌లో 188వ పుట పూడి ముహల్ల ఐదులో వ్రాసి యున్నదాని అనువాదమిట్లు గలదు. ఎవరైతే తన వాహె గురు అల్లాహ్‌ను ఆరాధించరో వారి జీవితము పనికిరానిది. వారు స్వయముగా మరణింతురు. గురుగ్రంథ్ సాహెబ్‌లో మరో చోట ఇట్లు వ్రాసియున్నది. తనను తాను త్యాగము చేసినప్పుడే దేవుడు భేటి అగును. దీనిని మించిన వివేకవంతమైన విషయము మరేమి యుండును. (పుట 722)

తరువాత గురు గ్రంథ్ సాహెబ్ పుట 9లో ఆసా ముహల్ల ఒకటిలో ఇట్లు వ్రాసి యున్నది. నిజమైన దేవుని నామ ఆకలి నాకు కలుగుతుంది. నా బాధలు, కష్టములన్నియు దేవుని నామ ఆకలితో దూరమగును. ఇంకను ఇట్లనెను.

తనలో గర్వమును నశింపజేయుము. అనంతరం దేవున్ని గుర్తించుము. తద్వారా దేవుని ప్రియులుగా మారుతారు. (గురు గ్రంథ్ సాహెబ్ ఆసా ముహల్లహ్ పుట 377)

పవిత్ర ఖుర్‌ఆన్ కూడ ఇదే.

اِنَّ الَّذِيْنَ يَسْتَكْبِرُوْنَ عَنْ عِبَادَتِيْ سَيَدْخُلُوْنَ جَهَنَّمَ دٰخِرِيْنَ (అల్ ముమిన్ :61) అనగా నా ఆరాధన చేయుటకు తమను అతీతులని భావించువారు

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 16 MAY 2019 Issue No. 20

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

తప్పక అవమానమునకు గురి అయి నరకములో ప్రవేశింతురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

جو خاک میں ملے اسے ملتا ہے آشنا　　اے آزمانے والے یہ نسخہ بھی آزما
چھوڑو غرور و کبر تقویٰ اسی میں ہے　　ہو جاؤ خاک مرضئ مولیٰ اسی میں ہے

అనగా మట్టిలో కలిసినవానికే ఆ మిత్రుడు లభించును. ఓ పరీక్షించువాడా! ఈ చిట్కాను కూడ పరీక్షించుము. గర్వము, అహంకారమును వీడుము. ఇందులోనే దైవ భీతి గలదు. మట్టి అగుము. ఇందులో దేవుని ప్రీతి గలదు.

దైవ ఏకత్వము – ఇస్లాం:

ఇస్లాం ఎంత గొప్ప రీతిలో అల్లాహ్ తఆలా సంపూర్ణ, స్వచ్ఛమైన దైవ ఏకత్వమును స్పష్టముగా ప్రవేశపెట్టినదో పరిశీలించుటకు ప్రయత్నించుదాం రండి!

పవిత్ర ఖుర్ఆన్‌లోని ఒక అతి సంక్షిప్త గొప్ప అధ్యాయము అనగా అల్ ఇఖ్లాస్‌లో ఎంతో స్పష్టముగా దైవ ఏకత్వ బోధన ఇవ్వబడినది. ఇట్లనెను.

قُلْ هُوَ اللّٰهُ أَحَدٌ۔ اَللّٰهُ الصَّمَدُ۔ لَمْ يَلِدْ وَلَمْ يُوْلَدْ۔ وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا أَحَدٌ۔

అనగా నీవు ప్రపంచమంతటా ఇట్లు ప్రకటించుము. అల్లాహ్ ఉనికి ఎటువంటిదనగా ఉనికిపరంగా అతడు ఒక్కడే. అతడు దేనికి ఆరంభము కాదు, అంతము కాదు. ఎవరిని పోల్చి లేడు. అతని వలె మరేదియును లేదు. అల్లాహ్‌కు ఎవరి అవసరము లేదు. అందరికి అతని అవసరమున్నది. అల్లాహ్ స్వయంభువు. అతడు ఎవడిని ప్రసవించలేదు. అతడు ప్రసవించబడలేదు. అతనికి ఎన్నడు ఎవ్వడు సమానుడు కాలేదు.

అల్లాహ్ తఆలా ఒక్కడు, సాటి లేని వాడనుటకు ఒక అద్భుతమైన నిదర్శనమును పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు తెలిపెను. لَوْ كَانَ فِيْهِمَا آلِهَةٌ إِلَّا اللّٰهُ لَفَسَدَتَا۔ (అన్బియా:23) అనగా ఆకాశము, భూమిలో అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవము యున్నచో రెండు అనగా ఆకాశము, భూమి వ్యవస్థ పరంగా నాశనమై యుండేవి. దేవుళ్లు ఇద్దరు యున్నచో రెండు సమాన చట్టములు ప్రపంచములో నడిచేవి. ఫలితముగా ప్రపంచములోని ఒక భాగము ఒక వైపు పోవును రెండవ భాగము మరో వైపు పోవును. కాని ఇలా లేదు. ప్రపంచమంతటా ఒకే చట్టము కొనసాగుచున్నట్లు కనిపించుచున్నదని విజ్ఞాన శాస్త్రము తెలుపుతుంది. అల్లాహ్ తఆలా స్వయముగా తాను ఒక్కడినే, సాటి లేని వాడనని సాక్ష్యమిచ్చెను. అతడిట్లు తెలిపెను.

شَهِدَ اللّٰهُ أَنَّهٗ لَا إِلٰهَ إِلَّا هُوَ وَالْمَلَائِكَةُ وَأُولُوا الْعِلْمِ قَائِمًا بِالْقِسْطِ لَا إِلٰهَ إِلَّا هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ۔

(ఆలె ఇమ్రాన్:19) అనగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవము లేదనుటకు అతడే సాక్షి. దేవదూతలు, జ్ఞానధనులు కూడ అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవము లేదను సాక్ష్యమును ఇత్తురు. న్యాయ పరిరక్షకుడు, శక్తిమంతుడు, వివేకవంతడు తప్ప మరెవడును కాడు.

మరో చోట అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. فَاذْكُرُوا اللّٰهَ كَذِكْرِكُمْ آبَاءَكُمْ أَوْ أَشَدَّ ذِكْرًا۔ (అల్ బఖరహ్:126) మీ పితరులను స్తుతించినట్లే అంత కంటే అధికముగా అల్లాహ్‌ను స్తుతింపుము.

గౌ॥ శ్రోతలారా! అల్లాహ్ తఆలా ఇక్కడ తన ఏకత్వము గురించి ఒక స్వాభావిక బోధన ఇచ్చెను. అనగా ప్రపంచములో ఒక స్వాభిమానము, వివేకి అయిన మానవుడు ఒకరి కంటే ఎక్కువ తండ్రుల వైపు తనను అంకితం చేయుటకు ఇష్ట పడడు. మానవుని ఈ స్వాభావిక స్వాభిమానమును ఉద్రేకించుచు ఇట్లు నుడివెను. నీ తండ్రి ఒక్కడేనని నీవు గర్వ పడినట్లే ఒకరి కంటే ఎక్కువ తండ్రులు యుండడం మీకు ప్రకోపము కలిగించునట్లే మీరు కూడ తమను తమ సృష్టికర్త, అధినేత అయిన ఏకైక దేవుని వైపున అంకితము చేసుకొనుము.

దేవుడు ఒక్కడే అని నమ్ముటలో దాగియున్న మరో గొప్ప వివేకమేమనగా ప్రపంచములో స్థిర, నిజమైన శాంతి ఏర్పడి పరస్పర జగడములు, ద్వేషములు ముగిసిపోవును.

ఉదా॥ ఒక కుటుంబములో పిల్లలు పరస్పరం జగడమాడుచు, కొట్టుకుంటున్నప్పుడు తండ్రి అక్కడికి అకస్మాత్తుగా రాగానే వివాదములన్నియు సమసిపోవును. పిల్లలందరు భయపడి మౌనముగా యుందురు. ఇదే విధముగా హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం اَلْخَلْقُ عِيَالُ اللّٰهِ అభిప్రాయమును వెల్లడించుచు దేవుని సృష్టిని మొత్తం హిందువులైనను, ముస్లిములైనను, బౌద్ధులైనను, సిక్కులైనను క్రైస్తవులైనను తుదకు దేవున్ని నిరాకరించు నాస్తికులైనను అందరు దేవుని కుటుంబమని పేర్కొనిరి. ఇదే విధముగా మానవజాతి మొత్తం ఒకే కుటుంబమునకు చెందినవారని నిర్ణయించి ఎలాంటి హెచ్చు తగ్గుదలను, పేద ధనిక, కుల మతాలకతీతంగా, ఒకరికి ఒకరిపై ప్రాధాన్యతనివ్వకుండా అల్లాహ్ తఆలాను అందరికి తండ్రిగా పేర్కొనిరి. తద్వారా హద్దులు దాటి హింస, క్రూర మార్గమును అవలంభించిన వారిని అల్లాహ్ తఆలా తప్పక శిక్షించునని, క్రూరుని నుండి పీడితునికి హక్కు ఇప్పించును ఫలితముగా ప్రపంచము శాంతి నిలయమగునని హృదయములలో నమ్మకము కలుగును. ఈ వివేకము వల్లనే ఇస్లాం సకల మతాల ప్రజలను ప్రతి ధార్మిక ప్రాథమిక బోధన అనగా దైవ ఏకత్వము వైపు ఆహ్వానించుచు ఇట్లనెను.

قُلْ يَا أَهْلَ الْكِتَابِ تَعَالَوْا إِلٰى كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ أَلَّا نَعْبُدَ إِلَّا اللّٰهَ وَلَا نُشْرِكَ بِهٖ شَيْئًا
وَلَا يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا أَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ فَإِنْ تَوَلَّوْا فَقُوْلُوا اشْهَدُوْا بِأَنَّا مُسْلِمُوْنَ۔

(ఆలె ఇమ్రాన్:65) అనగా నీవిట్లనుము. ఓ గ్రంథము పొందిన ప్రజలారా! మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము. మనలో ఎవ్వడు ఎవడిని అల్లాహ్‌కు తప్ప ప్రభువుగా ఎన్నుకొనడు. ఈ విధముగా మీకును, మాకును సమానముగా వర్తించు కట్టుబాటు చేసికొందుము రండు. వారు కాదన్నచో నీవు ఇట్లనుము. నిశ్చయముగా మేము విశ్వాసులము. మీరు దీనికి సాక్షులు.

ఈ పవిత్ర సూక్తిలో ఎంతో మనోహరమైన పద్ధతిలో మానవ జాతి ఐక్యత కొరకు ఒక కేంద్ర సూత్రమును సూచించెను. అది సమస్త మతాల సంయుక్త బోధన ప్రకారమే యున్నది.

గౌ॥ శ్రోతలారా! నేడు మానవ హృదయములలో దైవ ఏకత్వ లేమితనము వలన పరస్పర సంబంధములు, సోదరభావ బంధుత్వము ఘోరంగా పడిపోయినది. నేడు దైవ ఏకత్వము, మానవజాతి ఐక్యత లేక పోవడం వలన మానవుడు మతము, ధర్మము పేరున వర్గము, పక్షము పేరున పరస్పరం జగడమాడడమే కాక ఒకరు మరొకరి ప్రాణ శత్రువులుగా మారి కూరగాయల వలె కోయబడుచున్నారు. ఈ విధముగా ప్రపంచ శాంతికి ప్రమాదము ఏర్పడుచున్నది. యదార్థమేమనగా దైవ ఏకత్వమును అంగీకరించనిదే మానవ మెదడు చిక్కులు, ఇబ్బందుల నుండి మోక్షము పొందలేదు. దేవుని ఉనికిని ఒప్పుకొననిదే అతని ఆస్థానములో పడనిదే ఎన్నడు నిజమైన శాంతి, ఆత్మ శాంతి ప్రాప్తి కాదు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz